WANTED

**జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.**

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

**సంప్రదించాల్సిన నెంబర్లు:**

**9492580091**



Facebook.varadhinews

విశ్వ

# వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి:1

సంచిక:82

గురువారం,

28.11.2024




హైదరాబాద్‌లో

## నత్తనడకన సర్వే

- పలుచోట్ల వివరాలు ఇవ్వని ప్రజలు
- 5 లక్షల ఇళ్లలో పూర్తికాని స్టిక్కర్ల ప్రక్రియ
- గ్రామీణ ప్రాంతాల్లో మరింత వేగం
- అడిగి మరీ నమోదు చేయించుకుంటున్న ప్రజలు
- 16 జిల్లాల్లో 100 శాతం సర్వే కంప్లీట్

వారధి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కోటీ 10 లక్షలకు పైగా ఇళ్లలో సర్వే పూర్తయినట్లు తెలుస్తోంది. అయితే హైదరాబాద్ నగరంలో సర్వే నత్తనడకన సాగుతోంది. గ్రేటర్ హైద రాబాద్ నగరంలో మొత్తం 25.05 లక్షలకు పైగా ఇళ్లుంటే ఇంకా 5 లక్షల ఇళ్లకు స్టిక్కర్ వేయడమే పూర్తికాలేదు. కుటుంబ యజమా నులు సహకరించకపోవడం, ఇంటికి తాళం వేసి ఉండటం, కుటుంబ సభ్యులెవరూ అందుబాటులో లేకపోవడంతో ఇళ్ల లెక్కలే ఇంకా తేలలేదు. మ రికొన్ని చోట్ల సర్వే సి బ్బందికి వివరాలు ఇచ్చేందుకు ఇంటి య జమానులు నిరాకరిస్తున్నారు. దీంతో సర్వే ముందుకు కదలడం లేదు. ఇదిలావుంటే గ్రామాల్లో మాత్రం సర్వే వేగంగా జరుగు తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఏదైనా ఇంటికి సర్వేకు వెళ్లకపోతే ఎందుకు రాలేదని స్థానిక పంచాయతీ సిబ్బందిని నిలదీస్తున్నారు. సర్వే అనంతరం కొత్త రేషన్‌కార్డులు కూడా ఈ వివరాల ప్రకారం ఇస్తారని

..మిగతా 2 లో

# మోడీ టార్గెట్ తెలంగాణ..

## రాష్ట్రంపై బీజేపీ అధిష్టానం ఫోకస్




- ఎంపీలు, ఎమ్మెల్యేలతో ప్రధాని భేటీ
- తాజా రాజకీయ పరిస్థితులపై చర్చ
- కేంద్ర పథకాల అమలు తీరుపై ఆరా
- పార్టీ బలోపేతంపై నేతలకు దిశానిర్దేశం
- 2028లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ
- పార్టీ వేగంగా విస్తరిస్తోందన్న ప్రధాని మోదీ
- డిసెంబర్‌లో కొత్త అధ్యక్షుడి ప్రకటన
- రేసులో ఈటల, డీకే అరుణ, రఘునందన్ రావు, అర్వింద్

### డిసెంబర్‌లో కొత్త అధ్యక్షుడు

డిసెంబర్ చివరి నాటికి జాతీయ అధ్యక్షుడితో పాటు తెలంగాణకు కొత్త అధ్యక్షుడు వస్తారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రధానితో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నవంబర్ నెలాఖరు వరకు అన్ని గ్రామ కమిటీలను పూర్తి చేస్తామని.. డిసెంబర్ మొదటి వారంలో మండల కమిటీలు, ఆ జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పకొచ్చారు. అనంతరం జాతీయ, రాష్ట్ర అధ్యక్షుడిని నియమించనున్నట్లు వివరించారు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటల, అర్వింద్ పోటీపడుతున్నట్టు ప్రచారంలో ఉంది. అయితే ఎవరిని నియమించాలనే దానిపై ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

వారధి, స్టేట్ బ్యూరో:

తెలంగాణ బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో తొలిసారి భేటీ అయ్యారు ప్రధాని మోడీ. ఇన్నాళ్ళు లేనిది మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే.. పార్టీ టార్గెట్ లో ఉన్న తెలంగాణ ప్రజా ప్రతిని ధులతో సమావేశం అవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో ఈ మీటింగ్ ద్వారా రాష్ట్ర పార్టీ కేడర్‌కు ఆయన ఎలాంటి సందేశం ఇవ్వాలనుకున్నారన్న చర్చ జరు గుతోంది. ఇదేమీ ఆషామాషీగా జరిగి ఉండదని, బీజేపీలో ఇలాంటి మీటింగ్స్ జరగడానికి కొన్ని ప్రత్యేకమైన లెక్కలు ఉంటాయని, ఆ కోణంలోనే తెలంగాణ ప్రతినిధులతో భేటీ అయి ఉండవచ్చని అంటున్నారు. తెలంగాణపై గట్టి ఆశలే పెట్టుకుంది బీజేపీ. అయితే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించ లేకపోయింది. కానీ, లోక్‌సభ ఎన్నికలకు వచ్చేసరికి 8ఎంపీ సీట్లు గెల్చుకుంది. ఇక ఆ ఊపుతో.. ఇప్పటికైనా తెలంగాణలో సంస్థా గతంగా బలోపేతం కావాలని చూస్తోంది. నేతల మధ్య సమన్వయం లేక పోవడం

..మిగతా 2 లో



## భారత్‌లో హైస్పీడ్ రైళ్లు

- గంటకు 280 కిలోమీటర్ల వేగంతే ప్రయాణం
- చెన్నై కోచ్ ఫ్యాక్టరీలో మాన్యుఫ్యాక్చరింగ్
- ఒక్కో బోగీకి రూ.28 కోట్లు ఖర్చు
- రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్


..మిగతా 2 లో



## మహా సీఎం రేసు నుంచి షిండే అవుట్

- ఫడ్నవీస్‌కు దక్కనున్న అవకాశం
- తాను తప్పకుంటున్నానన్న ఏక్‌నాథ్ షిండే
- బీజేపీ అధిష్టానానిదే తుది నిర్ణయమని వెల్లడి
- ఎన్‌డీఏ సమావేశంలో అధికారిక ప్రకటన

..మిగతా 2 లో



## సరోగసి పేరుతో లైంగిక వేధింపులు

- బిల్డింగ్ పై నుంచి దూకి మహిళ మృతి
- రాయదుర్గంలో ఘటన
- కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు

..మిగతా 2 లో



## స్మశానమే ఆ తల్లి నివాసం

- మంటగలిసిన మానవత్వం
- బ్రతికుండగానే కాటికి చేరిన వృద్ధురాలు
- కన్నతల్లిని స్మశానంలో వదిలేసిన కొడుకులు
- జగిత్యాల పట్టణంలో దారుణం
- వృద్ధురాలి రోదన

వారధి, స్టేట్ బ్యూరో:

మానవత్వం మంటగలిసింది. తమను పెంచి పెద్ద చేసిన తల్లిని జీవితాంతం హాయిగా చూసుకో వాల్సిన సంతానం

..మిగతా 2 లో

## రంగంలోకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

- వారం పాటు బీఆర్ఎస్ గురుకుల బాట
- నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు
- హాస్టళ్లలో పరిస్థితులపై అధ్యయనం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్



వారధి, స్టేట్ బ్యూరో:

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీలక బాధ్యతలు అప్పగించారు. గురుకుల పాఠశాలల్లో సమ స్యలపై అధ్యయనానికి ప్రవీణ్ కుమార్ ఆధ్వ ర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని నియ మించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలు, ప్ర భుత్వ పాఠశాలల్లో వరుస మరణాలు, ఇతర విషాద ఘటనల నేపథ్యంలో.. ఆయా విద్యా సంస్థల్లో నెలకొన్న పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున 'గురుకుల బాట' పేరుతో కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

..మిగతా 2 లో

## కాంగ్రెస్‌ను ఎవ్వడూ టచ్ చేయలేడు

- దేశవ్యాప్తంగా పెరుగుతున్న గ్రాఫ్
- కేటీఆర్ ఇంకా భ్రమల్లో బతుకుతున్నాడు
- ఆయన కాలం చెల్లిపోయింది
- బీఆర్ఎస్ కొట్టేసిన భూముల లెక్కలన్నీ తీస్తాం
- కాంగ్రెస్‌కు టచ్‌లో బీఆర్ఎస్ఎమ్మెల్యేలు
- మంత్రుల మధ్య ఎలాంటి విభేదాల్లేవు
- కేసీఆర్ అసెంబ్లీ వచ్చి తన రోల్ ప్లే చేయాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు



వారధి, స్టేట్ బ్యూరో:

కేటీఆర్ భ్రమలో బతుకుతున్నాడని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమ ర్శించారు. కాంగ్రెస్ ను ఏమీ చేయలేరని నొక్కి చెప్పారు. కాంగ్రెస్ ను కూకటి వేళ్లతో పీకుతామని కేటీఆర్ విచిత్రంగా మాట్లా డుతున్నారని ఫైర్ అయ్యారు. ఆయన కాలం చెల్లిపోయిందని, కాంగ్రెస్ ను టచ్ చేయలేరని సవాల్ విసిరారు. బుధవారం ఆయన గాంధీ భవన్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పార్టీలోకి కొత్త నేతలు వచ్చినప్పుడు కాస్త డిస్టబెన్స్ సహజమేనని వివరించారు. కానీ సమన్వయం చేస్తూ ముందుకు సాగుతా మన్నారు. ఎక్కడ పార్టీకి డ్యామేజ్ జరగ కుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్

..మిగతా 2 లో

# మోడీ టార్గెట్ తెలంగాణ..

మొదటిపేజీ తరువాయి

వల్లే రాష్ట్రంలో వెనకబడుతున్నామని, అదే పార్టీకి పెద్ద మైనస్ అని అధిష్టానం గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ విషయం ప్రధాని మోడీ దృష్టికి కూడా వెళ్ళిందని, ఆ క్రమంలోనే పార్టీ ప్రజా ప్రతినిధులతో సమావేశమైనట్టు తెలుస్తోంది. కొంత కాలంగా పార్టీ కార్యకలాపాలతో అంటీ ముట్టనట్టుగా ఉంటున్న రాజాసింగ్ కూడా మోడీతో మీటింగ్‌కు హాజరవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంటే... అంతా విభేదాలు వీడి.. ఇక నుంచి కలిసి పనిచేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పవర్ దిశగా పార్టీని సిద్ధం చేయమని చెప్పినట్టయిందని అంటున్నారు.

**2028 ఎన్నికలే లక్ష్యం..**

తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ వేగంగా విస్తరిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, వివిధ అంశాలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు తెలంగాణలో ఎలా అమలు జరుగుతున్నాయనే దానిపై ప్రధాని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పథకాలను సమగ్ర అమలు చేసేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఎంపీలు, ఎమ్మెల్యేల యోగక్షేమాలను ప్రధాని అడిగినట్లు సమాచారం. కలిసి మెలిసి పని చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. 2028లో బీజేపీ అధికారంలోకి రావాలంటే ఇప్పటి నుంచే సమన్వయంతో కష్టపడి పని చేయాలని చెప్పినట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని సూచించినట్లు తెలుస్తోంది. అనంతరం సమావేశం ఫొటోలతో ప్రధాని మోడీ ఎక్స్‌లో ఇంగ్లీష్ తోపాటు తెలుగులోనూ పోస్టు చేశారు. 'తెలంగాణ బీజేపీకి చెందిన శాసనసభ్యులు, ఎంపీలతో చాలా మంచి సమావేశం జరిగింది. రాష్ట్రంలో మా పార్టీ ఉనికి వేగంగా పెరుగుతోంది. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారు. బీఆర్ఎస్ దుష్టపాలన గురించి పూర్తిగా భయంకరమైన జ్ఞాపకాలను కలిగి ఉన్నారు. ఎంతో ఆశతో బీజేపీ వైపు చూస్తున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బీజేపీ గట్టి స్వరం వినిపిస్తూనే ఉంటుంది. మా కార్యకర్తలు మా అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారు' అని ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# నత్తనడకన సర్వే

మొదటిపేజీ తరువాయి



ప్రచారం జరుగుతున్నందున అవి లేనివారు తమ వివరాలను శ్రద్ధతో రాయించుకుంటున్నారు. గ్రామాలకు చెందిన కొందరు సమీప పట్టణాలు, నగరాల్లో ఉపాధి కోసం వలస వెళ్లారు. వారు ఇప్పుడు గ్రామాలకు వచ్చి తమ ప్రాంత గణకులు ఎవరు అనేది తెలుసుకుని వారు పనిచేసే కార్యాలయానికి వెళ్లి వ్యక్తిగత వివరాలన్నీ నమోదు చేయించుకుంటున్నారు. 16 జిల్లాల్లో 100 శాతం సర్వే పూర్తయిందని అధికారులు తెలియజేశారు.

**అధికారులకు కీలక ఆదేశాలు**

సర్వేను వేగంగా పూర్తిచేసినా ఆ సమాచారాన్ని మొత్తం కంప్యూటరీకరిస్తేనే ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఆన్‌లైన్‌లో అందుతుంది. సర్వే ఫారాల్లో నమోదు చేసిన సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించి డేటా ఎంట్రీ ఆపరేటర్, గణకులు కలసి పొరపాట్లు రాకుండా కంప్యూటరీకరించాలని ప్రభుత్వం హెచ్చరించింది. ఇప్పటివరకు 1.10 కోట్ల ఇళ్లలో సర్వే పూర్తిచేయగా దాదాపు 21 లక్షల కుటుంబాల వివరాలను కంప్యూటరీకరించారు. సర్వే పత్రాలు ఎట్టిపరిస్థితుల్లో బయటకు పోకూడదని, కట్టుదిట్టంగా భద్రపరచాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆన్‌లైన్‌లో నమోదు సమయంలో తప్పులు దొర్లకుండా పర్యవేక్షించాలని, నమూనాగా కొన్ని పత్రాలను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ప్రభుత్వం కలెక్టర్లకు స్పష్టం చేసింది.

# రంగంలోకి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొదటిపేజీ తరువాయి

ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7 వరకు ఇది కొనసాగుతుందని పేర్కొన్నారు. ''గురుకుల విద్యాసంస్థల నిర్వహణలో అపార అనుభవమున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో కమిటీని వేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాసంస్థలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, రెసిడెన్షియల్ కాలేజీలను కమిటీ సందర్శిస్తుంది. అక్కడి స్థితిగతులు, సౌకర్యాలపై అధ్యయనం చేస్తుంది. కమిటీ నివేదిక ఆధారంగా పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి సూచిస్తాం. ఈ అంశాలను సభలోనూ లేవనెత్తుతాం. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకుంటే.. వివిధ రూపాల్లో ఒత్తిడి తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తాం. ఈ అంశాన్ని రాజకీయం చేయాలనుకోవడంలేదు. విద్యార్థుల మరణాలను నివారించటంలో విఫలమైన ప్రభుత్వమే ఆత్మవిమర్శ చేసుకోవాలి. 'గురుకుల బాట' కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు, విద్యార్థి విభాగం నాయకులు సహకారం అందించాలి'' అని కేటీఆర్ సూచించారు. బాలికల విద్యాసంస్థలను పార్టీ మహిళా నాయకులు, విద్యార్థి విభాగం మహిళా ప్రతినిధులు సందర్శిస్తారని కేటీఆర్ తెలిపారు.

**ఫార్మా విలేజ్‌ను వెనక్కు తీసుకోవాలి..**

నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో రైతుల ఆందోళన నేపథ్యంలో అక్కడ ఇథనాల్ పరిశ్రమ విషయంలో తీసుకున్నట్లుగానే లగచర్లలోనూ ఫార్మా విలేజ్ ఏర్పాటు నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై 'ఎక్స్'లో బుధవారం ఆయన స్పందించారు. ''లగచర్లలో పారిశ్రామికవాడ ముసుగులో ఫార్మా, సిమెంట్ ఫ్యాక్టరీల ఏర్పాటు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలి. అమాయకులైన గిరిజనుల భూములను బలవంతంగా లాక్కునే కుట్రలకు ఇప్పటికైనా తెరదించాలి. అక్కడ శాంతిని నెలకొల్పాలి. అనాలోచిత నిర్ణయాలతో మొన్న లగచర్లలో లడాయికి కారణమైన రేవంత్‌రెడ్డి.. తన మొండి వైఖరితో నిన్న నిర్మల్ జిల్లాలో ఇథనాల్ మంటలను రాజేశారు. ప్రజల అభీష్టం మేరకు నడుచుకోవడం.. వారి మనోభావాలను గౌరవించడం పాలకుడి ప్రాథమిక విధి. ఈ విషయాన్ని గుర్తెరిగి వెంటనే లగచర్ల సమరానికి కూడా ఫుల్‌స్టాప్ పెట్టాలి'' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సరోగసి పేరుతో లైంగిక వేధింపులు

- బిల్డింగ్ పై నుంచి దూకి మహిళ మృతి
- రాయదుర్గంలో ఘటన
- కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు

వారధి, స్టేట్‌బ్యూరో:

వివాహం జరిగి ఎన్నో ఏళ్లు గడిచినా పిల్లలు పుట్టలేదు. దీంతో సరోగసి విధానంలో పిల్లల్ని కనాలని నిర్ణయించుకున్న ఓ వ్యక్తి... ఒడిశాకు చెందిన దంపతులతో ఒప్పందం చేసుకున్నాడు. ఒప్పందం ప్రకారం.. ఆ జంటను ఒడిశా నుంచి హైదరాబాద్ తీసుకొచ్చాడు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఆ భార్యాభర్తలకు మాయమాటలు చెప్పి ఇద్దరినీ వేరు వేరుగా ఉంచాడు. మహిళను నెల రోజులుగా ఫ్లాట్‌లోనే బంధించి.. తన పైశాచికత్వాన్ని ప్రదర్శించాడు. దీంతో.. అతని లైంగిక వేధింపులు భరించలేని ఆ మహిళ.. సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన.. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మైహోం భూజా అపార్ట్‌మెంట్‌లో జరిగింది. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గంలోని మైహోం భూజా అపార్ట్‌మెంట్‌లోని 9వ అంతస్తులో ఉంటున్న 55 ఏళ్ల రాజేశ్ బాబు అనే వ్యక్తి.. సరోగసిలో పిల్లలు కనేందుకు ఒడిశాకు చెందిన దంపతులతో ఒప్పందం చేసుకున్నాడు. బిడ్డను కని ఇచ్చేందుకు రూ.10 లక్షలకు వాళ్లిద్దరి మధ్య ఒప్పందం కూడా కుదిరింది. దీంతో.. ఒప్పందం ప్రకారం అక్టోబర్ 24న ఆ దంపతులను హైదరాబాద్ తీసుకొచ్చాడు. 25 ఏళ్ల మహిళను తన ఫ్లాట్‌లోనే ఉంచుకున్న రాజేష్.. ఆమె భర్తకు మాత్రం అదే అపార్ట్‌మెంట్‌లోని మరో ఫ్లాట్ కేటాయించాడు.కాగా.. నెల రోజులుగా ఆ మహిళను కనీసం బయటకు కూడా వెళ్లనీయకుండా రాజేష్ తన ఫ్లాట్‌లోనే నిర్బంధించాడు. మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ.. పైశాచికత్వం చూపించాడు. కనీసం భర్తతో కూడా మాట్లాడనివ్వకుండా వేధింపులకు గురి చేశాడు. రాజేష్ వేధింపులు భరించలేకపోయిన ఆ మహిళ.. సోమవారం (నవంబర్ 26న) అర్ధరాత్రి 9వ అంతస్తు పైనుంచి కిందికి దూకి ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని కేసు నమోదు చేసుకున్నారు. రాజేష్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# స్మశానమే ఆ తల్లి నివాసం

మొదటిపేజీ తరువాయి

బరితెగించింది. ప్రాణం పోక ముందే కన్న తల్లిని కాటికి పంపారు కసాయి కొడుకులు. ఈ హృదయ విదారక ఘటన జగిత్యాల పట్టణంలో జరిగింది. గత ఎనిమిది రోజులుగా పట్టణంలోని మోతె స్మశాన వాటికలో రాజవ్వ అనే వృద్ధురాలు ఉంటోంది. ఇది చూసిన కొందరు ఇక్కడెందుకు ఉన్నావంటూ ఆరా తీయగా అసలు నిజం బయటపడింది. చావక ముందే తన కొడుకులు స్మశానంలో వదిలి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేసింది. పింఛన్ డబ్బులు ఇవ్వకపోవడంతో తాగుడుకు బానిసైన ఓ కొడుకు చితకబాది నెట్టి వేయడంతో వృద్ధురాలు రాజవ్వ కాలు విరిగింది. విరిగిన కాలు, అచేతన స్థితిలో రాజవ్వ స్మశానంలో బిక్కుబిక్కుమంటూ గడుపుతోంది. నలుగురు కొడుకులున్నా లాభం లేదని రాజవ్వ రోదించింది. సంక్షేమశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా ఆమెను ఆస్పత్రికి తరలించారు. వయోవృద్ధుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని సంక్షేమ శాఖ అధికారి నరేష్ తెలిపారు.

# మహా సీఎం రేసు నుంచి షిండే అవుట్

వారధి, నేషనల్ బ్యూరో:



మహారాష్ట్రలో సీఎం పదవిపై ఉత్కంఠ కొనసాగుతున్న వేళ ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి విషయంలో బీజేపీ నిర్ణయానికి పూర్తి మద్దతిస్తామని, అందుకు తాను అడ్డంకి కాదని పేర్కొన్నారు. థాణేలోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుధవారం షిండే మాట్లాడారు. మహాయుతి కూటమికి విజయాన్ని అందించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మహా సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్‌కే అవకాశం దక్కుతుందనే వార్తలు జోరుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో షిండే ఈ వ్యాఖ్యలు చేశారు. తద్వారా, సీఎం రేసు నుంచి తప్పుకున్నట్లు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. 'మహాయుతి కార్యకర్తలందరూ కష్టపడి పని చేశారు. కూటమికి మహారాష్ట్ర ప్రజలు ఘన విజయం కట్టబెట్టారు. ఎన్నికల సమయంలో తెల్లవార్లు పనిచేశాను. రోజుకు రెండు మూడు గంటలు మాత్రమే నిద్రపోయాను. ఒక కార్యకర్తలా చెప్పులరిగేలా తిరిగాను. నా దృష్టిలో సీఎం అంటే కామన్ మ్యాన్. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. కష్టాలన్నీ తెలుసు. మహిళలు, రైతులు ఇలా అన్నీ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు తీసుకొచ్చాం. మా సంక్షేమ పథకాలు చూసిన తర్వాతే ప్రజలు మళ్లీ పట్టం కట్టారు. సీఎంగా రెండున్నరేళ్లుగా చేసిన పని సంతృప్తినిచ్చింది. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రధాని మోదీ, అమిత్‌షా అండగా నిలిచారు. ప్రధాని మోదీ, అమిత్ షాతో ఫోన్‌లో మాట్లాడాను. సీఎం ఎంపిక విషయంలో వారు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాను.' అని ఏక్‌నాథ్ శిందే తెలిపారు.

**ఎలాంటి అసంతృప్తి లేదు..**

సీఎంగా రెండోసారి కొనసాగించకపోవటంపై తాను అసంతృప్తికి గురైనట్లు జరుగుతున్న ప్రచారాన్ని షిండే ఖండించారు. అలాంటిదేమీ లేనదని, సీఎంగా ఉన్న సమయంలో తనకు బీజేపీ మద్దతు ఇచ్చిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. మంగళవారం ఢిల్లీలో జరిగే ఎన్‌డీఏ సమావేశంలో ప్రభుత్వానికి సంబంధించిన అన్ని నిర్ణయాలు తీసుకుంటాని తెలిపారు.

నూతన సీఎం విషయంలో ప్రధాని మోదీ నిర్ణయాన్ని అంగీకరిస్తానని స్పష్టం చేసినందుకు ఏక్‌నాథ్ షిండేకు మహారాష్ట్ర బీజేపీ చీఫ్ చంద్రశేఖర్ బవాన్‌కులే కృతజ్ఞతలు తెలిపారు. దీంతో మహారాష్ట్ర సీఎం పదవిని ఫడ్నవీస్ చేపట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఢిల్లీలో జరిగే సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్ పేరు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్‌ను ఎవ్వడూ టచ్ చేయలేడు

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని భట్టి వివరించారు. ప్రతిపక్ష పార్టీ సభ్యులుగా అధికార పార్టీతో కలవడం సహజమేనని చెప్పారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి తన ప్లే ను రోల్ చేయాలని కోరారు.ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికలు, వచ్చిన ఫలితాలను ఆధారంగా చూస్తే బీజేపీకి ప్రజల్లో ఆదరణ క్రమంగా తగ్గి కాంగ్రెస్‌కు పెరుగుతున్నట్లు స్పష్టమవుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువగా గెలిచారని తెలిపారు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ మంత్రిని కాంగ్రెస్ అభ్యర్థి ఓడించారని గుర్తు చేసిన భట్టి, రైతు భరోసా విధివిధానాలపై కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కేటీఆర్ గత కొన్ని రోజులుగా సీఎంను, ప్రభుత్వాన్ని పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తాము బీఆర్ఎస్ మాదిరి నిర్బంధ పాలన చేయడం లేదని, ప్రజల కోసం తాము ద్వారాలు తెరిచి ఉంచామన్నారు. రాష్ట్రంలో భావ స్వేచ్ఛ, అందరికీ స్వతంత్రాన్ని ఇచ్చే ప్రజా పాలన కొనసాగుతోందన్నారు. పది సంవత్సరాల పాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్‌కు కనీస సంస్కారం లేకుండా కలెక్టర్‌ను సన్యాసి అని మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు.

# భారత్‌లో హైస్పీడ్ రైళ్లు

వారధి, స్టేట్ బ్యూరో:

స్థానికుల ఆందోళనల నేపథ్యంలో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌గుండంపెల్లి గ్రామాల మధ్య ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసింది. నిర్మాణంలో ఉన్న ఈ పరిశ్రమను ఇక్కడి నుంచి తరలించాలని స్థానిక రైతులు, ప్రజలు చేస్తున్న పోరాటం ఫలప్రదమైంది. ఈ మేరకు మంత్రి సీతక్క బుధవారం స్థానికులతో ఫోన్‌లో మాట్లాడి విషయాన్ని ప్రకటించారు. ఇథనాల్ పరిశ్రమ అనుమతులు, షరతులు, స్థానికుల ఆందోళనపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కు నివేదిక ఇచ్చారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులను పునః సమీక్షించాలని సర్కారు నిర్ణయించింది. ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. అవసరమైతే పరిశ్రమ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. తాజాగా ప్రభుత్వ సూచనల మేరకు ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

అంతకముందు ఇవాళ ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ గ్రామస్థులు చేపట్టిన నిరసనలో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఆందోళనకారులు పోలీసులపై దాడి చేయగా వారు పరుగులు తీశారు. ఈ ఆందోళనలో మహిళలు సైతం పురుగుల మందు డబ్బాలు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలంటూ దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నవంబర్ 26న కూడా జాతీయ రహదారిపై రాస్తారోకో చేయగా అక్కడికి వచ్చిన ఆర్డీవోను అడ్డుకుని కారు దహనానికి యత్నించారు. దీంతో కొద్దిసేపటి వరకు అక్కడ ఉద్రిక్తతకు దారితీసింది.

**ఆందోళన విరమణ**

మంగళవారం సాయంత్రం వరకు గ్రామస్థులు రహదారిపైనే వంటావార్పు నిర్వహించి అక్కడే భోజనం చేశారు. రాత్రి కూడా సెల్‌ఫోన్ల వెలుతురులో సైతం నిరసన కొనసాగించారు. ఈ నేపథ్యంలో గ్రామస్థుల ఆందోళనలపై స్పందించిన కలెక్టర్ సీఎం కార్యాలయం(సీఎంవో)కు నివేదిక పంపినట్లు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. దీంతో ఆందోళనకారులు సైతం నిరసన విరమించి ఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారు. అనంతరం పోలీసులు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.



విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక





## గురుకుల పాఠశాలలో వంటల నాణ్యత లోపం పై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం...

- మెను ప్రకారం ఆహారం ఇవ్వట్లేదని ఫిర్యాదు చేసిన విద్యార్థులు..

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గల జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల లోని వంటశాలను పరిశీలించి,వంటల్లో నాణ్యత లోపం ఉండటం,ఉడకని అన్నం బియ్యం లాగా,పెరుగు,పప్పు సాంబారు లో క్వాలిటీ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం కాసేపు జీవన్ రెడ్డి మాట్లాడారు.పప్పు ,సాంబారు నాణ్యత లేదని, వారానికి 5 గుడ్లు ఇవ్వాల్సింది గత వారం రోజుల నుండి గుడ్లు ఇవ్వడం లేదని,సోమవారం మాత్రమే గుడ్డు పెట్టారని విద్యార్థులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తెచ్చారు.ప్రతి రోజు ఏ టిఫిన్ ఇస్తున్నారని, మాంసం, గుడ్లు ఎన్ని సార్లు ఇస్తున్నారో విద్యార్థులను జీవన్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.ఈ నెలలో ఒకే సారి మాంసం ఇచ్చారని, వారం క్రితం గుడ్డు ఇస్తే మళ్ళీ నిన్ననే ఇచ్చారని విద్యార్థులు తెలిపారు.విద్యార్థులతో మెను ప్రకారం వారానికి 2 సార్లు మాంసం 5 సార్లు గుడ్లు ఇవ్వాలని, మీకు ఇస్తున్నారా అడిగితే విద్యార్థులు ఇవ్వడం లేదని చెప్పడంతో కాంట్రాక్టర్, సిబ్బంది పై ఎమ్మెల్సీ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి పిల్లకు భోజనానికి డబ్బు వెచ్చిస్తుంటే దానిలో మీరు కోత పెడుతున్నారని, జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చేస్తానని విద్యార్థులకు తెలిపారు.

# కష్టాల నౌకరీ..!

## పని ఒత్తిడిలో గ్రామపంచాయతీ కార్యదర్శులు

- వన్ మెన్ షోగా సెక్రటరీల పనితీరు
- కార్యదర్శిలకు తప్పని తిప్పలు
- అహర్నిశలు శ్రమిస్తున్న పట్టించుకోని ప్రభుత్వం



వారధి న్యూస్ మెదక్ జిల్లా బ్యూరో

పని ఒత్తిడి భారం భరించలేక గ్రామపంచాయతీ కార్యదర్శులు గోసపడుతున్నారు.! ప్రభుత్వ రంగంలో పని విషయంలో ప్రతి ఉద్యోగి కి పరిధి అంటూ ఉంటుంది. కానీ గ్రామపంచాయతీ కార్యదర్శులకు విధులు నిర్వహిస్తున్న వారి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఈ పని చేస్తే సరిపోతుంది కాకుండా. అన్ని పనులు వారే చేయాల్సి వస్తుంది. పదవీకాలం ముగిసి దాదాపు పది నెలలు అవుతున్న అభివృద్ధి కుంటుపడుతున్న పంచాయతీ కార్యదర్శులు పంచాయతీలు కల తప్పకుండా అభివృద్ధికి పాటుపడుతూ తమ వంతు ప్రయత్నంగా అహర్నిశలు ప్రయత్నిస్తూనే ఉన్నారు. పని ఒత్తిడి భారం భరించలేక గ్రామపంచాయతీ కార్యదర్శులు గోస పడుతున్నారు.! ప్రభుత్వ రంగంలోని పని విషయంలో ప్రతి ఉద్యోగికి పరిధి అంటూ ఉంటుందని గ్రామ పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఈ పని చేస్తే సరిపోతుందని కాకుండా అన్ని పనులు వారే చేయాల్సి వస్తుంది. గ్రామపంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు పది నెలలు అవుతున్న వెలవెలబోతున్న గ్రామపంచాయతీలకు సెక్రటరీ రూపంలో పోతున్న వన్నెను పోకుండా గ్రామపంచాయతీ కళా తప్పకుండా తమ వంతు ప్రయత్నంగా అహర్నిశలు పాటుపడుతూనే ఉన్నారు. సర్పంచ్ లేకుండానే గ్రామపంచాయతీలు ఇంకా పనిచేస్తున్నాయంటే గ్రామ పంచాయతీ సెక్రెటరీ వన్ మ్యాన్ షో గా మారి సర్పంచ్ లేకున్నా గ్రామ పంచాయతీ సెక్రెటరీ అనుకుంటే అన్ని నిరూపిస్తున్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ.. కలెక్టర్ వచ్చిన.. ఆర్డిఓ వచ్చిన.. స్పెషల్ ఆఫీసర్ వచ్చినా.. ఏ పై స్థాయి అధికారి వచ్చిన అంతా చూసుకునేది సర్దుబాటు చేసేది ప్రభుత్వ సెక్రటరీ మాత్రమే.

**వన్ మ్యాన్ షో గా... సెక్రటరీల పనితీరు.**

గ్రామపంచాయతీ సర్పంచులు ఉంటే సెక్రటరీలకు పనిభారం తగ్గేది. ఎందుకంటే అవార్డులో ఏ సమస్య ఉన్న ఆ సమస్య ముందుగా క్షేత్రస్థాయిలో ఉన్న వార్డు మెంబర్ కు అటుపై సర్పంచ్.. ఉప సర్పంచ్ సమక్షంలో ప్రత్యామ్నాయ మార్గాలను వారే చూసేవారు. కానీ ఇప్పుడు వారు లేని తరుణంలో ప్రత్యక్షంగా గ్రామపంచాయతీ సెక్రటరీ రంగంలోకి దిగి వార్డులో గల సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించే దిశగా తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా ఏ వార్డులోనైనా మురికి కాలువలు.. చెత్త పేరుకుపోయిన. బోర్లు పనిచేయకపోయినా.. చెత్త బండి రాకపోయినా.. ఏ సమస్యకైనా ప్రతి సమస్యను తనదైన శైలిలో పనిచేస్తూ సమస్యను పరిష్కరించడంతో ముందుంటున్నారు. సమస్య వచ్చిందని ఆయా వార్డుల వారు చెప్పడంతో ఆ సమస్యకు పరిష్కారం మార్గం కొద్దిగా ముందో.. వెనుకో మాత్రం పరిష్కారం చేస్తున్నారు.

### గ్రామ పంచాయతీ సెక్రెటరీకి... తప్పని తిప్పలు..

**కుల గణన సర్వేకు వచ్చిన ప్రతి అధికారి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించుకొని రావడం ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఇందులో కొసమెరుపు ఏంటంటే సదరుకుల గణనకు వెళ్లే అధికారులు మధ్యాహ్నం కూడా లంచ్ బాక్సులు తెచ్చుకోకపోతే సెక్రెటరీ దగ్గర ఉండి వాళ్లకు లంచులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నవైనం... సెక్రటరీ కూడా ఎక్కడినుండి తేవాలో ఎలా నెట్టుకు రావాలో అడప దడప అన్ని కష్టాలు పడి ఒక దారిన పడ్డాము అనుకునే లోపే ప్రభుత్వం వారు తీసుకువచ్చిన కులగనున్న సర్వే నిర్వహించిన సర్టిఫికెట్లు ఆన్లైన్ ద్వారా ఎంట్రీలు చేయించడం అది కూడా సెక్రటరీలకు ఆ పని అప్పగించడంతో ఇంకా వారి పని పెనం మీద రొట్టెల మారింది.**



## కాశిపల్లి లో అక్రమ నిర్మాణం చేపడుతున్న ఓ హోటల్ యజమాని...

- సెల్లార్ అనుమతి లేకుండానే సెల్లార్ నిర్మించిన ఎలాంటి చర్యలు తీసుకొని నగరపాలక అధికారులు...
- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్....

వారధి న్యూస్, గోదావరిఖని :

రామగుండం కార్పొరేషన్ పరిధి కాశి పల్లి లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని అక్రమంగా నిర్మించిన హోటల్ శ్రీమయి లగ్జరీ వెనకాల నూతన భవనాన్ని తొలగించాలని రామగుండం నగరపాలక సంస్థ ఇన్చార్జ్ కమిషనర్ అరుణశ్రీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ " రామగుండం కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ అనుమతులు మంజూరు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలోని కాశి పల్లి లో శ్రీ మై లగ్జరీ హోటల్ వెనకాల ఒక పెద్ద భవనం నూతనంగా నిర్మాణం జరిగిందని ఆ యొక్క భవనానికి ఎలాంటి సెల్లార్ అనుమతులు తీసుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో అక్రమంగా సెల్లార్ను నిర్మించడం జరిగిందని మరి అనుమతి ఇవ్వడానికి ఆ భవనాన్ని సందర్శించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ విధంగా అనుమతిచ్చారు తెలియజేయాలని వారు డిమాండ్ చేశారు.నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకొని టౌన్ ప్లానింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎస్సి వసతి గృహాలల్లో కలెక్టర్ తనిఖీ..

వారధి న్యూస్, యాదాద్రి భువనగిరి :

జిల్లాలోని సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో ఎస్సి బాలుర వసతి గృహాలను యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తనిఖీ చేశారు, అనంతరం వసతి గృహాల్లో ఉన్న బాత్రూంలను పరిశీలించి సమస్యలని తెలుసుకున్నారు, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు, కూరగాయలు వంట సామాగ్రి నాణ్యతలను హాస్టల్లో మౌలిక సదుపాయాలు వంటగది పరిశుభ్రత తాగునీటి సదుపాయం విద్యార్థుల భద్రత విద్యుత్ సదుపాయాలు పారిశుద్ధం క్షుణ్ణంగా పరిశీలించారు, ప్రతి విద్యార్థిని పాఠశాల ముగిసిన తర్వాత హాస్టల్లో చదివించాలని వార్డెన్ కి సూచించారు. విద్యార్థుల యొక్క రిజిస్టర్ ని చూసి హాస్టల్ కు రాని వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది, విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వ్యవహరిస్తే హాస్టల్ వార్డెన్ బాధ్యత వహించవలసి వస్తుందన్నారు,అనంతరం విద్యార్థులచే రాత్రి భోజనం చేసి వారితో పాటుగా హాస్టల్ గృహాల్లో పడుకోవడం జరిగింది. హాస్టల్ కి సంబంధించిన పనులను వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో కృష్ణ,ఎంపీడీఓ నర్సింహ, వార్డెన్ సుధాకర్, అధికారులు,పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు మెను ప్రకారం రోజు భోజనం అందించాలి...

- విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి...
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

వారధి న్యూస్ ,జగిత్యాల ప్రతినిధి

విద్యార్థులకు మెను ప్రకారం రోజు భోజనం అందించాలని, జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. జిల్లాలోని మెట్ పల్లి మండలం ఆరపేట గ్రామ శివారులో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూం ను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించడం జరిగింది. నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తులను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు.పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ప్రిన్సిపాల్ ని కలెక్టర్ ఆదేశించారు.పాఠశాల నిర్వహణలో , భోజన ఏర్పాట్లలో నిర్లక్ష్యం గా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కలెక్టర్ వెంట కోరుట్ల ఆర్.డి.ఓ, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మోహన్,సంబంధిత అధికారులు, ఇంచార్జి టీచర్ కె.ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థన స్థలాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

ధర్మపురి సీఐ రాం నర్సింంహారెడ్డి

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి




ప్రార్థన స్థలాలైన దేవాలయాలు,చర్చిలు, మజీదుల వద్ద తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జగిత్యాల జిల్లా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాంనర్సింహారెడ్డి సూచించారు. ధర్మపురి సర్కిల్ పరిధిలోని బుగ్గారం పోలీసు స్టేషన్ లో ఎస్సై శ్రీధర్ రెడ్డి తో కలిసి ప్రార్థన స్థలాల నిర్వహకులతో సీఐ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరం చేసిన వారిని కెమెరాలో నిక్షిప్తమైన ఆధారాల మూలంగా పట్టుకోవడమే కాకుండా నేరాల నియంత్రణ చేయవచ్చని తెలిపారు.గ్రామాలలో సైతం సీసీ కెమెరాల ఏర్పాటు చేసినట్లయితే దొంగతనాలను అరికట్టవచ్చన్నారు.అసాంఘిక కార్యకలాపాల పట్ల పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని,ఇట్టి విషయాల పట్ల పోలీసులకు సమాచారం ఇవ్వాలని,వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ పేర్కొన్నారు.ఇటీవల కాలంలో యువత గంజాయి పట్ల ఆకర్షితులై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సిఐ రాంనర్సింహారెడ్డి ప్రజలకు సూచించారు.బుగ్గారం ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ బుగ్గారం మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక కార్యకలాపాలు జరిగిన యూనిఫామ్ లేని పోలీసులైన ప్రజలు పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు




## భార్య,తల్లి నుంచి ఖతార్ కు రూ.5 లక్షలు తెప్పించుకుని జాడలేని జగిత్యాల జిల్లా వాసి

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి

ఖతార్ లో పని చేస్తూ జాడ తెలియకుండా పోయిన తన భర్త రాసూరి రాజేందర్ ఆచూకీ కని పెట్టాలని అతని భార్య సునీత మంగళ వారం హైదరాబాద్ లో ప్రవాసీ ప్రజావాణిలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్యా దేవరాజన్ కు విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట కాంగ్రేస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఉన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ కు చెందిన రాసూరి రాజేందర్ ఖతార్ లో తన ఉద్యోగం పోయిందని, మాల్టా దేశానికి వెళ్ళడానికి రూ.5 లక్షలు కావాలని తల్లిని, భార్యను కోరగా వారు అప్పుజేసి ఇండియా నుంచి ఖతార్ కు సొమ్ము బదిలీ చేశారు.డబ్బు ముట్టిన తర్వారా ఫోన్ స్విచాఫ్ చేసుకున్నాడని, గత ఆరు నెలలుగా జాడ తెలియడం లేదని ఖతార్ లో ఉన్నాడా? ఇండియాలో ఉన్నాడా? వెతికి పెట్టాలని ఆమె కోరింది. పోలీసుల ద్వారా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయించాలని జగిత్యాల జిల్లా స్త్రీ శశు సంక్షేమ అధికారి నరేష్ ను దివ్యా దేవరాజన్ ఆదేశించారు.



## ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా అజోలా కవర్ల పంపిణీ

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

హన్వాడ మండలం బుద్ధారం గ్రామంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాడి పరిశ్రమలు గల రైతన్నలకు అజోల్ల కవర్లను ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శిరీష అదేవిధంగా ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రతినిధి రవికుమార్ హాజరయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అగ్రికల్చర్ ఆఫీసర్ శిరీష మాట్లాడుతూ రైతులు ఈ యొక్క అజోల్ల కవర్లను అజోల్ల పెంచుకోవడానికి వినియోగించుకోవాలని అజోలా పెంచుకోవడం ద్వారా ఆవులకు, బర్రెలకు దానలాగా ఉపయోగపడుతుందని అదేవిధంగా ఈ యొక్క అజోల పెంచుకోవడం వల్ల పాలలో ఫ్యాట్ శాతం పెరుగుతుందని దీనికి తోడు ఈ యొక్క అజోళ్లను వరి చేలలో వేయడం ద్వారా గాలిలో ఉండే నత్రజని ని పీల్చుకొని కలుపు నివారణ చర్యగా కూడా పనిచేస్తుందని తెలియజేశారు రైతులకు సేంద్రియ వ్యవసాయం పైన అదేవిధంగా వ్యవసాయంలో నూతన ఒరవడిని పరిచయాలు చేస్తున్న ఐసిఐసి ఫౌండేషన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిఐసిఐ ప్రతినిధి రవికుమార్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సదస్సును విజయవంతం చేయండి

- అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ పిలుపు

వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:



ఈనెల 30న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే రైతు పండుగ సభను నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గడిచిన ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందన్నారు. ముఖ్యంగా రైతు రుణ మాఫీతో రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కనీసం 20 వేల మంది నుంచి 30 వేల మంది రైతులకు లబ్ది పొందారన్నారు. గతంలో మాజీ సీఎం దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతుల పక్షపాతిగా ఎలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాడో అంతకంటే రెట్టింపుగా ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు పెద్ద ఎత్తున చేకూరిన ప్రయోజనాలకు సంబంధించిన అంశాలు, వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులు, ఆదర్శ రైతుల ప్రసంగాలు, ఈ రైతు సదస్సులో ప్రధాన అంశాలుగా ఉంటాయన్నారు. ఈనెల 28 న ఉదయం 10 గంటలకు ఈ రైతు సదస్సు ప్రారంభమవుతుందని, మొదటి రోజు సదస్సుకు రైతులు హాజరవుతారని, ప్రారంభ సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో కలసి నేను ప్రారంభిస్తానని అన్నారు. రెండో రోజు 29న మహబూబ్ నగర్ జిల్లా యేతర ప్రాంతాల నుండి రైతులు హాజరవుతారని, 30 న రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి కనీసం లక్ష మంది రైతులు ఈ రైతు సదస్సుకు హాజరవుతారని వివరించారు. మొదటి రెండు రోజులు రోజు 5 వేల మంది చొప్పున రైతులు హాజరవుతారని 30 న జరిగే సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట గోపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.




## జడ్పీ పాఠశాలలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ యోగేష్ గౌతమ్

వారధి న్యూస్ మహబూబ్ నగర్,

నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన నేపథ్యంలో ఇవాళ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ బెన్ శాలం, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఆర్జెడి నర్సింహారెడ్డి సహా పలురు అధికారులు పాఠశాలను సందర్శించారు.జిల్లా కలెక్టర్ పాఠశాలలో వంటగదిని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం ఉపయోగిస్తున్న బియ్యంను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులు అధికారులతో సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం వికటిం విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై పు వివరాలు సేకరిస్తున్నారు. అదేవిధంగా ఫుడ్ పాయిజన్ కు గల కారణాల కోసం అధికారులు విచారణ జరుపుతున్నారు. అలాగే పాఠశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా మాగనూరు జడ్పీ హైస్కూల్ పరిసర ప్రాంతాల మొత్తం కూడా 144 సెక్షన్ విధించడం జరిగింది టిఆర్ఎస్ బిజెపి ధర్మ సమాజ్ పార్టీ అంబేద్కర్ సంఘాన్ని పిడిఎస్యు ఏబీవీపీ ప్రజా సంఘ పార్టీ నాయకులను అరెస్టు చేశారు

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ

వారధి న్యూస్ మహబూబ్ నగర్,




ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 30న (శనివారం) రైతు దినోత్సవం సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాకు విచేయుచున్న ఏ. రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు మల్టీ జోన్II ఐజి సత్యనారాయణ, ఐపీఎస్ అమిస్తాపూర్ గ్రామంలోని సభా ప్రాంగణాన్ని సందర్శించారు ఈ సందర్భంగా, ఐజి సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, విఐపీ ప్రాంతాల సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా, సభ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు పరిశీలించారు. విఐపీల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, నిషేధిత ప్రాంతాలను గుర్తించి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సభకు వచ్చే ప్రజల రాకపోకల సౌకర్యం కోసం ప్రత్యేక ట్రాఫిక్ మార్గదర్శకాలు రూపొందించమని సూచించారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలను గుర్తించి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పర్యటన సందర్భంగా వివిధ శాఖల సమన్వయంతో విధులు నిర్వహించాలని, అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు ఇచ్చారు. ప్రత్యేక భద్రతా బృందాలు మరియు డ్యూటీ చార్టులను స్పష్టంగా కేటాయించాలని పేర్కొన్నారు. హఠాత్పరిస్థితులలో స్పందన కోసం స్పెషల్ టీములను నియమించాలని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్, ఫైర్ సర్వీసులను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజల సౌకర్యం, భద్రత మా ప్రధాన కర్తవ్యం, అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్ , డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, బోత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

- చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

వారధి న్యూస్ , కొల్లాపూర్ :



మూడు రోజుల పాటు జరుగనున్న ఆర్ ఐ డి గోల్డెన్ జూబ్లీ స్వర్ణోత్సవాలు బుధవారం మధ్యాహ్నం మొదటి రోజు ప్రారంభమయ్యాయి.కొల్లాపూర్ పట్టణంలో ఆర్ఐడి హైస్కూల్/కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల కోసం చేసిన ఏర్పాట్ల తో కోలాహలంగా మారింది. పట్టణంలోని సురభి రాజుల కోటలో మొదలైన వేడుకలు అంబరాన్నంటాయి.ఈ ఉత్సవాలకు అతిరథ మహారథులు హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం బంగ్లాలో కార్యక్రమం నిర్వాహక అధ్యక్షుడు డాక్టర్ కాటికనేని సాయిప్రసాద్ రావు అధ్యక్షతన ప్రతినిధుల సమావేశం జరిగింది. ముందుగా సరస్వతి దేవికి పూజ, జ్యోతి ప్రజ్వలన అనంతరం అమరత్వం పొందిన పూర్వ విద్యార్థుల లకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా అతిథులు సభికులు సైతం ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మై హోమ్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు దంపతులు, డిల్లీ బిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాంగోపాల్ రావు, ప్రొఫెసర్ జయరాం రెడ్డి, తెలంగాణ సరస్వతి అధ్యక్షులు ఏలూరు శివారెడ్డి చేశారు. ఆ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.... తాను 1969 వరకు ఇక్కడి ఆర్ఐడీలో చదివినట్లు గుర్తు చేశారు. మనం ఈ వేదిక మీద ఉన్నామంటే ఈ స్థాయికి చేరడం దీనంతటికీ గురువులే కారణమని చెప్పారు. తాను బాల్యంలో స్కూలుకు డుమ్మా కొట్టి ఐదు పైసలకు కిరాయి సైకిల్ తొక్కేవాడినని, అలాగే తొక్కుడు బిల్ల ఆడేవాడినని మంత్రి జూపల్లి కృష్ణారావు బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. పట్టణంలో ఇప్పుడున్న తాసిల్దార్ కార్యాలయం, కోర్టు భవనం, ఆర్ ఐ డి హై స్కూల్, జూనియర్ కాలేజీ వంటి పలు భవనాలు సురభీ రాజులు ఇచ్చినవేనని ఆయన పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో కృష్ణా నదిలో సురభీ రాజుల భూములు మునకకు గురైన విషయాన్ని మంత్రి తెలిపారు.తనతో కలిసి చదువుకున్న క్లాస్ మెట్లలో కొందరి పేర్లు, అలాగే చిన్నప్పుడు చదువులు చెప్పిన గురువులైన లెక్కల మాస్టర్ పురుషోత్తమ రావు, అనంతరాంశర్మ, ఈశ్వరయ్య గౌడ్ వంటి పలువురు గురువుల పేర్లను చదివి స్మరించుకున్నారు. తమ కుటుంబ సభ్యులుగా భావించి ఆనాడు గురువులు ఇళ్ల వద్ద ట్యూషన్స్ చెప్పే వారనీ, అందుకు నెలకు రూ. 10 లు ఇస్తున్న విషయాన్ని మంత్రి జూపల్లి గుర్తు చేశారు. పూర్వ విద్యార్థి డిల్లీ బిట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాంగోపాల్ రావు మాట్లాడుతూ... 1981వరకు 17ఏళ్లు పాటు ఇక్కడి ఆర్ఐడి విద్యాలయంలో చదివిన పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండగా ఉత్సవాల సందర్భంగా పాఠశాల రూపురేఖలు మారడం తనకు సంతోషంగా ఉందన్నారు.ప్రొఫెసర్ జయరాం రెడ్డి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ దయాసాగర్, తెలంగాణ సరస్వతి పరిషత్ అధ్యక్షుడు ఏలూరిశివారెడ్డి, తదితరులు తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. సమావేశంలో కటికనేని విమల, స్వాతి, మున్సిపల్ చైర్ పర్సన్ రమ్య నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహిముదా బేగం మాట్లాడారు. కళాకారుల పాటలతో సభికులను ఎంతగానో ఆలరింపజేశాయి. ఉత్సవాలకు దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు రావడంతో పట్టణంలోని రాజా బంగ్లా ఆవరణమంతా జనసందడిగా మారింది.

కొల్లాపూర్ పట్టణంలో ప్రధాన రోడ్డు డివైడర్ల పై హృదయాలను ఎంతగానో ఆకట్టుకునే వివిధ రకాల అందానిచ్చే ఆహ్లాదకరమైన పూల అలంకరణ మొక్కలను నాటారు. అంతే కాకుండా కొల్లాపూర్ పట్టణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది.



## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక మాస వన సమారాధన

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి

వారధి న్యూస్/భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు క్రాస్ రోడ్ సమీపంలో ఉన్న సెంట్రల్ పార్క్ ఆవరణలో బుధవారం కొత్తగూడెం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది. సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి వచ్చే కార్తీకమాస వనసమరాధన కార్యక్రమం సందర్భంగా రెడ్డి బంధువులంతా కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రెడ్డి కులస్తులు ఐక్యంగా ఉండి మంచి మంచి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఎమ్మెల్యే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రెడ్డి బంధువులు ఒక దగ్గర ఏకమై వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.

కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రెడ్డి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు బుట్టెం మాధవరెడ్డి, సంఘం గౌరవ అధ్యక్షులు సీనియర్ నాయకులు లేళ్ళ వెంకట్ రెడ్డి గారు, మేరెడ్డి జనార్ధన్ రెడ్డి, పోరెడ్డి గోపాల్ రెడ్డి, కొడగండ్ల వెంకట్ రెడ్డి, ముప్పాని సోమిరెడ్డి, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వజ్రాల జమలా రెడ్డి, వై.శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జవహర్ రెడ్డి, కోశాధికారి కాసాని శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి వై.శ్రీనివాస్ రెడ్డి, ఆర్గనైజేషన్ కార్యదర్శి పైడిమర్ల శ్రీనివాస్ రెడ్డి, సంఘం నాయకులు లింగం పిచ్చి రెడ్డి,

రెడ్డం తులసి రెడ్డి, గుణాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బూసి రెడ్డి శంకర్ రెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి నరేందర్ రెడ్డి, విప్లవ రెడ్డి, నాదేళ్ల సుబ్బారెడ్డి, అన్నపురెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి, దుగ్గెంబడి విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మరోసారి ఉద్యమస్ఫూర్తి రగిలించే విధంగా దీక్ష దివాస్ నిర్వహించాలి

- ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా బి.ఆర్.ఎస్ ప్రభంజనం ఖాయం
- ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి:

నవంబర్ 29న జరిగే దీక్ష దివాస్ సన్నాహక సమావేశం బుధవారం వనపర్తి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ, "2009 నవంబర్ 29న కె.సి.ఆర్ చేపట్టిన దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకమైన ఘట్టం. ఇదే ఉద్యమ స్ఫూర్తితో మన శ్రేణులు ఉత్సాహంతో పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలపై పోరాడాలని" పిలుపునిచ్చారు. అలాగే, ప్రతి ఎన్నికలోనూ బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభంజనం ఖాయమని, ప్రజలు కె.సి.ఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, "కె.సి.ఆర్ దీక్ష తాలూకు ఉద్యమ స్ఫూర్తి మూడు తరాల పోరాటాన్ని ఉధృతం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అదే స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి" అని చెప్పారు.

**దీక్ష దివాస్ ముఖ్య కార్యక్రమాలు:**

1. తెలంగాణ అమరవీరులకు నివాళులు
2. తెలంగాణ తల్లికి నివాళులు
3. కె.సి.ఆర్ కటౌట్ కు పాలాభిషేకం
4. ఉద్యమ ఫోటో ప్రదర్శన
5. ఆసుపత్రిలో పండ్లు, పాలు పంపిణీ

పార్టీ శ్రేణులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కె.సి.ఆర్ నాయకత్వంలో గత 10 ఏళ్లలో తెలంగాణ నవనిర్మాణం చోటుచేసుకుంది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత విధానాలను ప్రజలు అర్థం చేసుకుని మళ్లీ బి.ఆర్.ఎస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వామన్ గౌడ్, వాకిటి శ్రీధర్, పెండెం కురుమూర్తి యాదవ్, నందిమల్ల అశోక్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం మిల్లులకు తరలింపులో జాగ్రత్తలు తీసుకోవాలి అదనపు కలెక్టర్

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

ఏదుల మండలంలోని చెన్నారం గ్రామంలో ఉన్న ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నాణ్యతతో మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలని ఆయన కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు అందించాల్సిన ధాన్యం నాణ్యంగా ఉండేందుకు తేమ, తాలు, చెత్త లాంటి అవశేషాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ధాన్యం సేకరణ అనంతరం నిర్దేశిత మిల్లులకు తరలింపు ఆలస్యం కాకుండా, ఆన్లైన్ నమోదు సక్రమంగా చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.



# నాణ్యమైన భోజనం అందించాలి

- **జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి**

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర కళాశాల వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.

విద్యార్థులకు వండి పెట్టే కూరగాయలు ఇతర ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు వండిపెట్టిన ఆహార పదార్థాలను మెస్ కమిటీ సభ్యులు భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని నాణ్యత విషయంలో రాజి పడద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు గాని బాగో లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన వేడి వేడి భోజనం పెట్టాలని విద్యార్థులు ప్లేట్లు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. స్టాక్ రిజిస్టర్ నిర్వాణ కచ్చితంగా పాటించాలని లేనిచో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని అన్నారు. విద్యార్థులకు భోజనం వాడేటప్పుడు ఫిల్టర్ నీళ్లు వాడాలని తాగడానికి కూడా ఫిల్టర్ల నీళ్లనే ఉపయోగించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో తేడా వస్తే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎం. నరసింహ వసతి గృహ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చికెన్ కత్తితో భార్య మెడ నరికిన భర్త...

**ఆసుపత్రికి తరలింపు.. పరిస్థితి విషమం**

వారధి న్యూస్,దేవరకొండ :

దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది దేవరకొండ సిఐ నరసింహులు కేసు వివరాలను తెలియజేశారు బుధవారం రోజు పడమటి పల్లి గ్రామ శివారులో మధ్యాహ్నం సమయంలో పడమటిపల్లి గ్రామస్తుడైన కిన్నెర బాలరాజు తన భార్య అయిన కిన్నెర అరుణపై కుటుంబ తగాదాలు మనసులో పెట్టుకొని చికెన్ కట్ చేసే కత్తితో దాడి చేసి మెడ పై నరికినాడు వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలియజేశారు.వారికి ఒక బాబు పాపా సంతానం కలరు. గత కొద్ది రోజులుగా నిందితుడైన బాలరాజు వేరే యువతితో అక్రమ సంబంధం విషయంలో ఇద్దరి మధ్య కుటుంబ కలహాలతో గొడవలు జరుగుచున్నవి. ఆ గొడవల నేపథ్యంలో సదరు బాలరాజు తన భార్యపై హత్య ప్రయత్నం చేసాడు బాధితురాలు తమ్ముడి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనున్నట్లు దేవరకొండ సీఐ నరసింహులు తెలియజేశారు..

# బీసీ మహాసభ మహబూబ్నగర్ జిల్లా సర్వసభ్య సమావేశం

- **స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు తమ సత్తా చాటాలి.**

**బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాన పాటి ప్రదీప్ కుమార్**

వారధి న్యూస్, షాద్ నగర్:-




మహబూబ్నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీ రామాలయంలో జరిగిన ఈ సమావేశంలో బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మెట్టుకాడి శ్రీనివాస్ మాట్లాడుతూ... బీసీల సంక్షేమం బీసీలు సంఘటితమవడం ద్వారానే సాధ్యమని, కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహించి కాపాడాలని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని, రాజకీయ రంగంలో బీసీలకు పునాది వేయాలని సూచించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణలో 126 బీసీ కులాలు కలిసికట్టుగా ముందుకు వస్తేనే తమ హక్కులను సాధించవచ్చని అన్నారు. రాజకీయ నాయకులు బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, కానీ బీసీల అభివృద్ధి కోసం చేసిన పని కనిపించడం లేదని విమర్శించారు. కులవృత్తులు పక్కకు పడుతున్నాయని, వాటి పునరుజ్జీవనానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కమిటీ ఎన్నికలు ఈ సమావేశంలో మహబూబ్నగర్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కుమ్మరి రామచంద్రయ్య,ప్రధాన కార్యదర్శిగా దేవరకద్ర జనార్ధన్ బోయ, ఉపాధ్యక్షులుగా శివసాగర్, ఆంజనేయులు, కార్యదర్శి కూర రాజలింగం, ఉప్పల శ్రీనివాసులు, రమేష్,సంయుక్త కార్యదర్శులుగా సుబ్రహ్మణ్యం, గణేష్,కోశాధికారి నీలి విష్ణు,కార్యనిర్వాహక కార్యదర్శులు ప్రకాష్ గౌడ్, కళ్యాణి అంబదాస్ నియమించారు. అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. బీసీ నాయకులు పార్టీలలో ఎదిగినా, బీసీల అభివృద్ధికి పెద్దగా కృషి చేయడంలేదని విమర్శించారు. బీసీలకు నిజంగా సేవ చేసే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ, సిద్ధిరామప్ప, సతీష్ బోయ, బ్రహ్మయ్య, అంబదాస్, పెంటయ్య యాదవ్, ప్రకాష్ చారు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# రైతు పండుగ.. రైతు అవగాహన సదస్సును విజయవంతం చేయాలి

- **దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

వారధి న్యూస్, దేవరకద్ర:

భూత్పూర్ మున్సిపాలిటీ అమిస్తాపూర్ వద్ద జరుగుతున్న రైతు పండుగ మరియు రైతుఅవగాహన సదస్సు సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అగ్రికల్చర్ అధికారులు, కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, "రైతులు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొని రైతు పండుగను విజయవంతం చేయాలని" పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ హామీలు నెరవేర్చడం:**

రుణమాఫీ అమలు కొనసాగుతుందని,రైతులకు బోనస్ అందజేస్తారని, రైతుబంధు పథకానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేయనున్నారని తెలిపారు.

**రైతు పండుగ ప్రత్యేకతలు:**

రైతు పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు వివిధ ప్రాంతాల నుంచి రైతులు హాజరుకాగా, శాస్త్రవేత్తల సలహాలు సాంకేతిక పరిజ్ఞానం వ్యవసాయ రంగంలో మరింత పురోగతి సాధించేందుకు మార్గదర్శకాలు అందించబడతాయని తెలిపారు.

**30వ తేదీన ముఖ్యమంత్రి ప్రకటన:**

రైతు పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని రెండు లక్షల పైచిలుకు రుణాలుండి మాఫీకి అర్హులైన రైతులకు శుభవార్త అందించనున్నారని పేర్కొన్నారు.

**పార్టీ శ్రేణులకు పిలుపు:**

ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, "రైతు పండుగను ప్రతిష్టాత్మకంగా తీసుకుని, నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున రైతులను సదస్సుకు తీసుకురావాలని" కోరారు.

**స్టాల్స్ పరిశీలన:**

తదనంతరం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి తో కలిసి రైతు పండుగ ప్రాంగణంలోని స్టాల్స్ ను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్, ఈ కార్యక్రమం రైతులకు ప్రయోజనకరంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

రైతు పండుగ, అవగాహన సదస్సు ద్వారా రైతులకు కొత్త మార్గాలు, సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు సంబంధించిన అవగాహన కలిగించడమే లక్ష్యమని తెలిపారు.



# రైతు సదస్సు విజయవంతం చేద్దాం...

- **వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్..శ్రీనివాస్ గౌడ్**

వారధి న్యూస్, వనపర్తి :

మహబూబ్ నగర్ లో ఈనెల 30న నిర్వహించే రైతు సదస్సు కు రైతులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆధునాతన సాగు పద్ధతులపై వ్యవసాయ శాఖ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖ అధర్వంలో ఈ నెల 28 నుంచి 150 స్టాళ్లతో వివిధ రకాలను వ్యవసాయ ఉత్పత్తుల ఏర్పాటు చేసి ప్రదర్శన ఇస్తారని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ జి చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి , జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ఉన్నత అధికారులు పాల్గొంటున్నారని ఆయన అన్నారు.

# షాద్ నగర్ కల్లుడిపో, దుకాణాలపై ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు

- **కల్లు సీసాల శాంపిల్స్ సేకరణ**
- **రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సీఐ బాలరాజు ఆధ్వర్యంలో దాడులు**

వారధి న్యూస్, షాద్ నగర్:



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ సీఐ బాలరాజు నేతృత్వంలో కల్లుడిపోతో పాటు పలు కల్లు దుకాణాల్లో సోదాలు చేపట్టారు.

**తనిఖీలు, శాంపిల్స్ సేకరణ:**

సీఐ బాలరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం కల్లు డిపోల్లో శాంపిల్స్ సేకరించడం జరిగిందని, కల్లు విక్రయ దుకాణాలలో కూడా కల్లు సీసాల శాంపిల్స్ను తీసుకుని వివరాలు సేకరించారని సమాచారం.

**కల్తీ కల్లు ఆరోపణలు:**

పట్టణంలోని పలు దుకాణాలలో కల్తీ కల్లు అమ్మకాలు జరుగుతున్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఈ దాడులు చేపట్టారు. తెల్లవారగానే కల్లు విక్రయ దుకాణాల్లో కల్తీ కల్లు అమ్ముతూ ప్రజల ఆరోగ్యంపై భయం కల్పిస్తున్నారన్న ఆరోపణలపై స్పందించిన అధికారులు సోదాలు నిర్వహించారు.

**అధికారుల ప్రకటన:**

కల్లు డిపో నిర్వహకులను మరియు దుకాణదారులను పలు వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కల్తీ కల్లు విక్రయాలను నివారించడానికి కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు.

ఈ దాడుల ద్వారా కల్తీ కల్లు వ్యాపారంపై సంక్షిప్త నివారణ చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. అదనంగా అందిన ఫిర్యాదులపై దర్యాప్తు కొనసాగుతుందని వెల్లడించారు.




# బాల్య వివాహాల ముక్తి, భారత కార్యక్రమం అవగాహన సమావేశం

- **అశ్రీత ఎన్జిఓ ఆధ్వర్యంలో శంషాబాద్ జూనియర్ కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం**

వారధి న్యూస్ శంషాబాద్:-

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "బాల్య వివాహాల ముక్తి భారత" కార్యక్రమం, బాల్య వివాహాల నిర్మూలనకు కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమం భాగంగా, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్షిత ఎన్జీవో ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించబడింది. బాల్య వివాహాలు నేరమని, ఈ దారుణాలు జరగడంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటే, షీటీమ్, ఎన్జీవోలు లేదా కాల్స్ సెంటర్ ద్వారా సమాచారం అందించాలని సూచించారు. బాల్య వివాహాలను జరిపే వారికి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ...పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉత్సాహపరిచారు, వారు మంచి ఉద్యోగాలు సాధించి, సాఫల్యవంతమైన జీవితాన్ని జీవించాలని కోరారు. చెడు అలవాట్లను బేరీజు పెట్టి, మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్జీవో ప్రతినిధి రాధిక మాట్లాడుతూ... రాధిక విద్యార్థులను తల్లిదండ్రులతో తమ జీవిత సమస్యలు పంచుకోవాలని, మంచి బంధాన్ని స్థాపించుకోవాలని కోరారు. ఆమె బాల్య వివాహాలు ఆరోగ్య సంబంధి సమస్యలు, చదువుకు అడ్డంకులు, ఆర్థిక ఇబ్బందులు కలిగిస్తాయని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి విద్య అందించి, భవిష్యత్తు కోసం ప్రోత్సాహాన్ని కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశం ఈ అవగాహన కార్యక్రమం బాల్య వివాహాల ప్రతికూల ప్రభావాలను వివరించడమే కాకుండా, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను చైతన్యవంతులను చేయడం లక్ష్యంగా పెట్టుకుందని సూచించారు. బాల్య వివాహాల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలు అమలు చేస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. బాల్య వివాహాలను గుర్తించినప్పుడు వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, దీని ద్వారా సమాజం, ఆరోగ్య, ఆర్థిక నష్టాలను అంగీకరించి, బాల్య వివాహాల నిర్మూలన కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు స్థానిక సంస్థల ప్రతినిధుల మధ్య అవగాహన పెంచి, సమాజాన్ని బాల్య వివాహాల నిర్మూలన కోసం ఒక నిర్దిష్ట దిశగా నడిపించే లక్ష్యాన్ని సాధించింది.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





## మదనాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థి ఆత్మహత్య: విద్యార్థి సంఘాల ఆందోళన

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

వనపర్తి జిల్లా మదనాపూర్ మండలంలో ఉన్న ఎస్సీ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థి ప్రవీణ్ ఆత్మహత్య చేసుకోవడంతో విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనపై సమగ్రమైన విచారణ జరిపించాలని, విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యూ, జీవిఎస్, ఎంఎస్ఎఫ్, బిజివిఎస్, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

విద్యార్థి సంఘాల నేతలు ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మదనాపురం గురుకుల పాఠశాలలో గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయి. మళ్లీ ఈ ఘటన అవడం అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణలో లోపం చూపుతో ఉన్న దృష్టాంతం" అని ఆరోపించారు.

అలాగే, "విద్యార్థి మరణం తర్వాత కనీసం ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడానికి అధికారులు ముందుకు రాలేదు. ఇది దుర్మార్గమని" అన్నారు. విద్యార్థుల ప్రాణాలు పోతున్నా, ప్రభుత్వం మరియు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని వారు ధ్వనించారు.

విద్యార్థి సంఘాల నేతలు, "తక్షణమే విచారణ జరిపి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని లేకపోతే, ఆందోళనలు, పోరాటాలు ప్రారంభిస్తామని" హెచ్చరించారు.

ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవన్ కుమార్, జీవిఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ రాజ్ కుమార్ నాయక్, పిడిఎస్యూ నాయకులు గణేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు పరుశురాము, బిజివిఎస్ నాయకులు శివ నాయక్, బీఎస్ఎఫ్ నాయకులు తోలురాము, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ ల ప్రత్యేక దృష్టి

- ప్రాజెక్టుల భూసేకరణలో ఇబ్బందులు ఎదురైతే తమను సంప్రదించాలి...
- ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి..
- వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి..

వారధి న్యూస్ –జగిత్యాల ప్రతినిధి





ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టు చేసే విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధి లోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై మంత్రి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీని కోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్ 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు.ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకం ధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూ. 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు.సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు,చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత,డి.ఆర్.డి.ఓ రఘువరన్ , డీఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ మేనేజర్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 6 గ్యారంటీల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం

- బీజేపీ రాష్ట్ర నేత మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీజేపీ సీనియర్ నాయకుడు, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు.బుధవారం నాచహల్లి గ్రామంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామన్నగారి వెంకటేశ్వర రెడ్డితో కలిసి బూత్ కమిటీ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి సంబంధించి ప్రతి స్థానంలో పోటీచేసి పార్టీ సత్తా చాటుతామని పురుషోత్తం రెడ్డి స్పష్టం చేశారు.

**మన్ కీ బాత్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి:**

"ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రతి నెల చివరి ఆదివారం గ్రామస్థాయిలో వినిపిస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ చేర్చడమే మా లక్ష్యం," అని పేర్కొన్నారు. ఈ దిశగా గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**బూత్ కమిటీ ఎన్నికలు:**

ఈ సమావేశంలో బూత్ కమిటీకి కొత్త పదాధికారులను ఎన్నుకున్నారు:
అధ్యక్షుడు: కావలి అంజనేయులు
కార్యదర్శి: బర్ల మల్లేష్
మన్ కీ బాత్ ప్రముఖ్: మిద్దె శ్రీకాంత్
వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్: నవీన్
సభ్యులుగా సురేష్ గౌడ్, బర్ల వెంకటేష్, మిద్దె శివ, సాయికుమార్, శివకుమార్, లక్ష్మయ్య, పెంటయ్యలను నియమించారు.

**కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు:**

పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, "రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమే," అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ దూకుడు ప్రదర్శించి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ నమ్మకాన్ని చాటాలని నేతలు పిలుపునిచ్చారు.



## ప్రభుత్వం నిర్లక్ష్యంతో గురుకులాల్లో విద్యార్థుల మరణాలు పెరుగుతున్నాయి

యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్

వనపర్తి, వారధి న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్‌లో బుధవారం బీజేపీ యువమోర్చా నిర్వహించిన క్రియాశీల సభ్యత్వ నమోదు మరియు సమీక్ష సమావేశంలో రాష్ట్ర యువమోర్చా అధ్యక్షుడు సేవెళ్ల మహేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఉంటూ, అత్యంత ముఖ్యమైన విద్యాశాఖకు ఇప్పటికీ మంత్రిని నియమించకపోవడం విద్యాశాఖపై ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనం. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు ఒకరి తర్వాత ఒకరు ప్రాణాలు కోల్పోతుండటానికి ఈ నిర్లక్ష్యమే కారణం," అని అన్నారు.

**గురుకుల పాఠశాలల సమస్యలపై తీవ్రంగా ఆగ్రహం:**

బాసర ట్రిబుల్ ఐటీ నుంచి నేటి మదనాపురంలో ఏడవ తరగతి విద్యార్థి ఆత్మహత్య వరకు అన్నీ విద్యాశాఖలో అవ్యవస్థలను స్పష్టం చేస్తున్నాయన్నారు ఆయన అన్నారు. వెంటనే గురుకుల పాఠశాలల కోసం నోడల్ అధికారులను నియమించి, సమస్యలను పరిష్కరించేందుకు హడాహుడిగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

"6 మోసాలు, 66 అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. విద్యార్థినుల కోసం స్కూటీ ఇచ్చామంటూ, నిరుద్యోగ భృతిపై పెద్ద ప్రకటనలు చేస్తూ, వృద్ధులు, రైతులు, మహిళలు, అన్ని వర్గాలను మోసం చేస్తున్నారు," అని కాంగ్రెస్ నేతలను తీవ్రంగా విమర్శించారు.

బీజేపీ యువమోర్చా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని, వనపర్తి జిల్లాలో లక్ష్యానికి 80% స్థాయిలో సభ్యత్వం సాధించినందుకు నాయకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ, సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మంటేపల్లి పురుషోత్తం రెడ్డి, యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మంత్రి సుధీర్, పట్టణ అధ్యక్షుడు ఎద్దుల రాజు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతయే జాతి సాధికారత – ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి , వారధి న్యూస్:

తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు కళాశాలలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జ్యోతి ప్రజ్వలనం చేసి, చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు.

**మహిళా సాధికారతపై ఎస్పీ:**

ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ, "మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతూ, తమ స్థాయిని చాటుకుంటున్నారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలకు కూడా విద్య, స్వేచ్ఛ ఇవ్వడం అత్యవసరం. అప్పుడే వారు అన్ని రంగాలలో సత్తా చాటగలరు," అని అన్నారు. "ఒక మహిళా చదువు ఉన్నా, ఆమె పిల్లలకు సమాజం పట్ల అవగాహన కల్పించగలదు. కాబట్టి ఆడపిల్లల విద్య కీలకం," అని అన్నారు. అలాగే, ఓపిక, సంకల్పం, కుటుంబ ఆర్థిక భారాల భరించగల శక్తి గురించి కూడా ఎస్పీ ప్రసంగించారు.

మహిళలు ప్రతి అడ్డంకును అధిగమించాలి: మహిళలు మగ వారికి ధీటుగా విజయాలను సాధిస్తున్నారు. వారు ప్రతి కష్టాన్ని అధిగమించి, సమాజాన్ని ముందుకు నడిపించాలి. మహిళల సాధికారతే జాతి సాధికారత," అని ఎస్పీ తెలిపారు.

"వేధింపులకు గురైన మహిళలు, బాలికలు వెంటనే డయల్ 100 ద్వారా సమాచారాన్ని అందించి, తమను వేధిస్తున్న వారిని న్యాయపరమైన శిక్షకు గురిచేయాలని" ఎస్పీ సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, జిల్లా మెడికల్ అధికారి డా. శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాంబాబు, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ చెన్నామ్మ తామస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, సఖి సీఏ కవిత, భరోసా శిరీష, సౌజన్య, వనజ, విజయ్ కుమార్, విష్ణు, మరియు పాఠశాల విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో రూ.386.24 కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు....

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వారధి న్యూస్, నల్గొండ:

ఈ వానాకాలం ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 936 మంది రైతుల నుండి 386 కోట్ల 24 లక్షల రూపాయల విలువ చేసే లక్ష 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.ధాన్యం సేకరణలో భాగంగా జిల్లాలో 346 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులలో భాగంగా 22,515 మంది రైతులకు 318.54 కోట్ల రూపాయల చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు.

సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 1547 మంది రైతుల ద్వారా 8001 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందుకుగాను 512 మంది రైతులకు 7 కోట్ల రూపాయలు చెల్లించమన్నారు కలెక్టర్ త్రిపాఠి.తక్కిన మొత్తం త్వరలోనే చెల్లించనున్నట్లు వెల్లడించారు కాగా సన్నదాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ చెల్లింపులో భాగంగా కోటి 51 లక్షల రూపాయలను రైతులకు బోనస్ గా ఇచ్చామని కలెక్టర్ ఇలా త్రిపాఠి లెక్కలతో సహా వివరించారు.



## పేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం...

లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...

వారధి న్యూస్, కూకట్ పల్లి :

నిరుపేదల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 173 మంది లబ్ధిదారులకు 1,73,20,068/ఒక కోటి డెబ్బై మూడు లక్షల ఇరవై వేల అరవై ఎనిమిది రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 73 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందచేయడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సంజీవ రెడ్డి, ప్రసాద్, లక్ష్మీనారాయణ, కాశినాథ్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, ఎల్లం నాయుడు, అష్రాఫ్, పోశెట్టి గౌడ్, శ్రీహరి, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధితులకు సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ...!

వారధి న్యూస్, వికారాబాద్ ప్రతినిధి:

సీఎం సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీం భరత్ అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలోని చించల్ పేట్, నవాబ్ పేట్,మధారం,నాగిరెడ్డిపల్లి గ్రామాలకు సంబందించిన 3,40వేల 500 రూపాయల సీఎం సహాయక నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డిలా ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం,ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు.వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాల ప్రభావతిఆనంధం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,చిట్టిగిద్ద మాజీ ఎంపిటిసి మహమ్మద్ ఏక్బాల్,కిసాన్ సెల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్,నర్సింహా రెడ్డి,లక్ష్మణ్,అనిల్ కుమార్,ఏజాస్,మహిళా నాయకురాలు మంజుల,తదితరులు పాల్గొన్నారు.

విశ్వ
వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com






## వనపర్తిలో బేటి బచావో బేటి పడావో, బాలికల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు

- డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి :

మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం అధ్వ ర్యంలో బుధవారం వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు బేటి బచావో బేటి పడావో అవగాహన, గాంధీ నగర్ లోని ప్రాథమిక ఆసుప త్రిలో గర్భిణీలకు బాలింతలకు బాలిక యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కా ర్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు అమ్మాయి విద్య ప్రాముఖ్యత గురించి లింగ వివక్షత రూపుమాపుట గురించి విద్యార్థులకు ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో డ్రాప్ ఓటు రేట్ ను తగ్గించడం ఆస్పత్రిలో ప్రస వాల సంఖ్యను పెంచాలని వివరించారు. గాంధీ నగర్ లోని ప్రాథమిక ఆసుపత్రిలో గర్భిణీలకు బాలింతలకు బాలిక యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి చిన్నపిల్లలకు ఉన్నటువంటి సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ గురించి వారికి తెలియజేయడం జరిగింది. గర్భస్థ శిశువు ఆడ, మగ అని తెలుసుకోవడం చట్టరీత్య నేరమని అవ గాహన కల్పించారు. అలాగే పిల్లలకు స్వీప్ ఆక్టివిటీలో భాగంగా విద్యార్థుల కు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగింది. సందేహాలు ఉన్నట్లయితే 1950 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలన్నారు. 18 సం వత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువత వారి యొక్క పేరును నమోదు చేసుకో వాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది వజ్రాయుధమని తెలియజేశారు. దాని ద్వారా మంచి వ్యక్తులని ఎన్నుకొని దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జనరల్ స్పెషలిస్ట్ సలోమి, స్పెషలిస్ట్ ఇన్ ఫైనన్స్ లెట్రసీ సుమ, కళాశాల ప్రి న్సిపల్, ప్రాథమిక ఆసుపత్రి నుండి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఈనెల 29న జరుగు దీక్షా దివస్ కార్యక్రమం ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త జయప్రదం చేయాలి: వనమా రాఘవ

వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం :

ఈనెల 29వ తేదీన జరగనున్న దీక్షా దివస్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పూర్తి స్థాయిలో జయప్రదం చేయాలని బిఆ ర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ పేర్కొన్నారు.

**కొత్తగూడెం నియోజకవర్గం నుండి 1000 మందికి తగ్గకుండా పాల్గొనాలి**

వనమా రాఘవ నేతృత్వంలో కొత్తగూడెం ని యోజకవర్గం నుండి కనీసం 1000 మంది పార్టీ కార్యకర్తలు దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానం తెలిపారు. ఈ సంద ర్భంగా, పార్టీ కార్యకర్తలు దీక్షా దివస్ కార్యక్ర



మం లో సమాధానం పొందడం, పార్టీ దిశలో ముందుకు సాగడం, ప్రజలకు మంచి సేవలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వ హించబడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం సన్నాహక సమావేశంలో మున్సి పల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీలు బుక్య సోనా, బాదావత్ శాంతి, మండల పార్టీ అధ్య క్షులు కొట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ అంబుల వేణు, రుక్మేందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా తదితర ప్రముఖ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాలు మరియు పట్టణ, మండల కమిటీల నాయకులు పాల్గొని పార్టీ కార్యకర్తలకు ఉత్తేజపరిచిన ప్రసంగాలు అందించారు. ఈ కార్యక్రమం దశల వారీగా నిర్వహించబడుతుంది, కాబట్టి ప్రతి కార్యకర్త దీక్షా దివస్ పాల్గొని దీక్షను విజయవంతంగా చేయాలని పార్టీ నాయకులు అభ్యర్థించారు.



## పాపన్న పేట హేడ్ కానిస్టేబుల్ నాగప్పగారి వీరప్ప కన్నూమూత

- అంత్య క్రియల్లో పాల్గొన్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్.

వారధి న్యూస్, పాపన్నపేట:

పాపన్న పేట పోలీసు స్టేషన్లో హెడ్ కానిస్టే బుల్ గా విధినిర్వహణ చేస్తున్న నాగప్ప గారి వీరప్ప (58) మంగళవారం మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని రోజుల కిందట అనారోగ్యం బారిన పడటంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా లివర్ ఇన్ ఫెక్షన్తో నిన్న ఉదయం 8 గంటలకు కన్నుమూశా రు. చికిత్సకు వీరప్ప దేహం అనూకులించ పోవడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు వీరప్ప తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు వీరప్ప ఉమ్మడి మెదక్ జిల్లాలో కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తు న్నారు. వీరప్పకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరప్ప మృతి పట్ల రేగోడు పట్టణం లో విషాదఛాయలు అలముకున్నాయి.



## నూతన జిల్లా డిఆర్ఓగా భుజంగరావు బాధ్యతల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డిఆర్ఓ భుజంగరావు
- శుభాకాంక్షలు తెలిపిన అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి

వారధి న్యూస్ మెదక్ జిల్లా బ్యూరో

నూతన జిల్లా డిఆర్ఓగా భుజంగారావు బా ధ్యతల స్వీకరణ నియామకమైన బుధవారం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా డిఆర్ఓ భుజంగరావు మా ట్లాడుతూ నిర్మల్ జిల్లా స్పెషల్ డిప్యూటీ కలె క్టర్గా విధులు నిర్వహిస్తూ బదిలీల్లో భాగంగా మెదక్ జిల్లా డిఆర్ఓగా ప్రభుత్వం నియమిం చింది అని తెలిపారు రెవిన్యూ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో సమ న్వయంతో పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన డిఆర్ఓకి సంబంధిత అధికారులు సిబ్బంది పుష్పగు చ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు




## డాక్టర్ అల్లే శ్రీనివాసులు వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి , వారధి న్యూస్:

వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు పదవిని చేప ట్టిన సందర్భంగా బుధవారం జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు మరియు ఆరోగ్య విస్తరణాధికారులు కలసి ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా డాక్టర్ అల్లే శ్రీనివాసు లు మాట్లాడుతూ, "అందరూ సమిష్టిగా ప్రతి ఆరోగ్య కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, జిల్లాను ఆరోగ్య పరమైన ప్రథమ స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలి. ఉద్యోగుల సమస్యలను పరిష్క రించడానికి నేను వ్యక్తిగతంగా ప్రయత్ని స్తాను. నాకు తెలిసి ఏ సమస్య అయినా ఉంటే, దయచేసి నా దృష్టికి తీసుకొరా," అని చెప్పారు.

ఉద్యోగుల విధినిర్వహణపై సూచనలు: ఆయన మాట్లాడుతూ, "సూపర్వైజరీ స్టాఫ్ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, క్రమశిక్షణతో విధులను నిర్వ ర్తించండి. ప్రజలకు ఆరోగ్య కార్యక్రమా లు చేరువయ్యే విధంగా మనం పనిచేస్తా మని," అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు శ్రీనివాస్ జీ, సురేష్ కుమార్, ఆరోగ్య విస్తరణాధికారులు రవీందర్ గౌడ్, విద్యాసాగర్, చంద్రయ్య, దామోదర్, శ్రీనివాస్ కొండ, హెల్త్ సూ పర్వైజర్లు నర్సింగరావు, ఓం ప్రకాష్, సురేందర్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలోని మూడు జిల్లాల్లో కొత్త ఎయిర్ పోర్టులు..!!

**బసంత్ నగర్ ఎయిర్పోర్టు స్థల మార్పిడి ప్రభుత్వ నిర్ణయం....**


వారధి న్యూస్,గోదావరిఖని :

వరంగల్ తో పాటు మరో మూడు చోట్ల ఎయిర్పోర్టులు మంజూరు చేయాలని, వెంటనే పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల చర్యలు చేప డ్తున్నామని, కేంద్రం కూడా సహకరించా లని, అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాల్వంచ, అంతర్గాం, ఆదిలాబాద్లోనూ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు గతంలో గుర్తించిన స్థలం అనువుగా లేనందున ప్రత్యామ్నాయంగా పాల్వంచలో 950 ఎకరాలు గుర్తించామ ని, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దృష్టికి సీఎం రేవంత్రెడ్డి తీసుకెళ్లారు. ఆ భూమి వివరాలు ఏఏఐకి అందజేశామని, వెంటనే విమానాశ్రయ ఏర్పాటుకు అనుమ తులు ఇవ్వాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో గతంలో గుర్తించిన భూమి ఎయిర్ పోర్ట్ ని ర్మాణానికి అనువుగా లేదని, ఏఏఐ ప్రీఫీజు బిలిటీ సర్వేలో తేలిందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రభుత్వం అంత ర్గాంలో 591.24 ఎకరాలు గుర్తించిందని, అక్కడ ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు పర్మిషన్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆదిలాబాద్లో భారత వైమానిక దళం (ఐఏఎఫ్) ఆధ్వర్యంలో ఇప్పటికే 369.50 ఎకరాల భూమి ఉందని, పూర్తి స్థాయి కార్య కలాపాలకు అదనంగా 249.82 ఎకరాలు అవసరమని చెప్పారు. అదనంగా అవసర మైన భూమి సేకరించి, అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గి రిజనులు ఎక్కువగా ఉన్న ఆదిలాబాద్ కు వెంటనే ఎయిర్పోర్ట్ మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కె.రఘువీర్ రెడ్డి, ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఆర్.రఘురామిరెడ్డి, కడియం కావ్య కూడా ఉన్నారు.




## కిరణ్మయి కి సేవా రత్న అవార్డు

వారధి న్యూస్ మహబూబ్ నగర్,


ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి సామాజిక సేవా కార్యక్రమంలో తమకంటూ ఒక గుర్తింపును తెచ్చుకొని , పలు సాంఘిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని, సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను మహబూ బ్నగర్ జిల్లాలోని జ్ఞాన భారతి హై స్కూల్ ప్రి న్సిపాల్ బి కిరణ్ మై ఇంటలెక్చువల్ సేవా రత్న అవార్డ్స్ 2024 కు గాను అందించారు. బి. కిరణ్మయి కరోనా సమయంలో కూడా బీదవారికి ఆహారము లేక బయటకు వెళ్ల లేక దిక్కు తోచని స్థితిలో ఉన్న వారికి తమ వంతుగా బియ్యము, కూరగాయలు ,అన్న దానము నిర్వహించి పలువురి ప్రశంసలు పొందారు.

కొన్ని వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి , తమ పాఠశాలలో బీద కుటుం బాలకు చెందిన పలు విద్యార్థులకు అతి తక్కువ ఫీజుతో విద్యను అందించి, వారికి ఉన్నతమైన విద్యను అందించి ,ప్రస్తుతం వారు ప్రభుత్వ ఉద్యోగులుగా మారడానికి తమ వంతుగా కృషి చేశారు .

వీరు రాబోయే కాలంలో విద్యార్థులకు, బీద కుటుంబీకులకు , పలు ప్రభుత్వ పోటీ పరీ క్షలకు రాసేవారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించి, ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని, వీరు మరిన్ని సేవా కార్యక్రమా లు నిర్వహించాలని ఆశిద్దాం.

## గురుకుల విద్యార్థి ఆత్మహత్య

వారధి న్యూస్, వనపర్తి ప్రతినిధి:



తెలంగాణలో మరో విషాద సంఘటన చోటుచేసుకుంది వనపర్తి జిల్లా మదనా పురం మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి విద్యార్థి ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నా డు. ఈ సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. కొన్నూరు గ్రామానికి చెందిన ప్రవీణ్ ఏడవ తరగతి చదువుతు న్నాడు. గురుకుల పాఠశాలలో దుప్పటి తో ఫ్యాన్కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన ఎవరూ లేని సమయంలో జరిగినట్లు తోటి వి ద్యార్థులు చెబుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆత్మహత్యకు సంబంధిం చిన కారణాలు ఇంకా తెలియలేదు వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడా.. లేదా ఇతర కారణాల కారణంగా జరిగిందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# టెల్కోలకు బ్యాంక్ గ్యారంటీ నిబంధన రద్దు..

ముంబయి : టెలికం కంపెనీలు బ్యాంక్ గ్యారంటీలు సమర్పించాల్సిన నిబంధనను ఎత్తివేస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో టెలికాం కంపెనీలపై ఆర్థికంగా భారం తగ్గనుందని ఆ పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 2022కు ముందు నిర్వహించిన వేలంలో స్పెక్ట్రం దక్కించుకున్న టెలికాం కంపెనీలు బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాలన్న నిబంధనను కేబినెట్ తొలగించింది. చెల్లించాల్సిన స్పెక్ట్రమ్ చెల్లింపులకు సంబంధించి వొడాఫోన్ ఐడియా వచ్చే 2025 అక్టోబర్ నుంచి 2026 సెప్టెంబర్‌ల మధ్య దాదాపు రూ.24,746 కోట్లు విలువైన బ్యాంకు గ్యారెంటీలను సమర్పించాల్సి ఉంది. తాజా నిర్ణయంతో తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న విఐకి భారీ ఉపశమనం లభించినట్లయ్యింది. దీంతో మంగళవారం ఇంట్రాడేలో విఐ షేర్లు 17 శాతం మేర పెరిగాయి. తుదకు బిఎస్ఇలో 7.88 శాతంతో రూ.7.53 వద్ద ముగిసింది. ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ ఎంటిఎన్ఎల్ షేర్ 2.60 శాతం పెరిగి రూ.48.54 వద్ద ముగిసింది. మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డిఎకి మెజారిటీ దక్కడంతో రెండు రోజులు లాభాల్లో సాగిన స్టాక్ మార్కెట్లు మంగళవారం నేల చూపులు చూశాయి. ఉదయం లాభాల్లో మొదలయిన స్టాక్స్.. మధ్యాహ్నం వరకు పెరుగుతూ వచ్చి.. ఆ తర్వాత చివరిలో అమ్మకాలను చవి చూశాయి. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ చివరకు 106 పాయింట్లు పతనమై 80,004కు దిగజారింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 27.40 పాయింట్ల నష్టంతో 24,194.50 వద్ద ముగిసింది. 2,179 షేర్లు లాభపడగా.. 1,580 షేర్లు నష్టపోగా.. 105 షేర్లు యథాతథంగా నమోదయ్యాయి.



# ఎగుమతుల్లో మారుతీ సుజుకీ నయా రికార్డ్..




భారతదేశ ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి మరో మైలురాయిని సాధించింది. ఈ కంపెనీ భారతదేశంలో 3 మిలియన్ల కార్లను విదేశీ దేశాలకు ఎగుమతి చేసిన మొదటి తయారీదారుగా అవతరించింది. ఇటీవల గుజరాత్‌లోని పిపావావ్ పోర్ట్ నుంచి సెలెరియో, ఫ్రాంక్స్, జిమ్నీ, బాలెనో, సియాజ్, డిజైర్ మరియు ఎస్‌ప్రెస్సో వంటి మోడళ్లు ఉన్న 1,053 యూనిట్లను ఎగుమతి చేయడంతో ఈ మైలురాయిను చేరుకుంది. ఈ నేపథ్యంలో మారుతీ సుజుకీ ఎగుమతుల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. మారుతి సుజుకి కంపెనీ భారతదేశం నుంచి 1986లో వాహనాల ఎగుమతిని ప్రారంభించింది. 500 కార్లను సెప్టెంబరు 1987లో హంగేరీకి రవాణా చేసింది. కంపెనీ 201213 ఆర్థిక సంవత్సరంలో వాహన ఎగుమతుల్లో 1 మిలియన్ మై లు రా యి ని చేరుకుంది. తర్వాత తొమ్మిది సంవత్సరాల్లో అంటే 202021 ఆర్థిక సంవత్సరంలో రెండు మిలియన్ యూనిట్లను ఎగుమతి చేసింది. అయితే పెరిగిన తయారీ టెక్నాలజీ కారణంగా కేవలం మూడు సంవత్సరాల తొమ్మిది నెలల్లో 3 మిలియన్ల యూనిట్లను ఎగుమతి చేసింది. మారుతీ సుజుకీ ఎగుమతులు భారతదేశ ఆటోమొబైల్ తయారీ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని, అలాగే గ్లోబల్ వేదికపై బ్రాండ్ ఇండియా పేరును నిలబెడుతున్నామని మారుతీ సుజుకీ ఇండియా లిమిటెడ్ ఎండీ అండ్ సీఈఓ హిసాషి టేకుచి స్పష్టం చేశారు. భారత ప్రభుత్వం తీసుకున్న 'మేక్ ఇన్ ఇండియా' నిర్ణయం మారుతీ సుజుకీ ఈ స్థాయి కార్ల ఎగుమతులను చేసిందని వివరించారు. భారతదేశం నుంచి మన ఎగుమతులు 4 సంవత్సరాల క్రితం కంటే 3 రెట్లు పెరిగాయని నిపుణులు చెబుతున్నారు. ఈ గ్లోబల్ డిమాండ్ నుంచి ప్రేరణ పొందిన మారుతి సుజుకి 203031 నాటికి వాహన ఎగుమతులను 7.5 లక్షల యూనిట్లకు విస్తరించాలని నిర్ణయించుకుందని వివరిస్తున్నారు. మారుతీ సుజుకీ సంస్థ ఈ ఏడాది అక్టోబర్‌లో అత్యధికంగా 33,168 యూనిట్ల నెలవారీ ఎగుమతులు చేసింది. ఈ కంపెనీ ప్రస్తుతం ప్యాసింజర్ వాహన విభాగంలోని మొత్తం ఎగుమతుల్లో 40 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మారుతి సుజుకి ఏప్రిల్, అక్టోబర్ మధ్య 1,81,444 యూనిట్లను ఎగుమతి చేసింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో 17.4 శాతం వృద్ధిని సాధించింది. ప్రస్తుతానికి ఈ కంపెనీ దాదాపు 100 దేశాలకు 17 మోడళ్లను ఎగుమతి చేస్తోంది.




# పెరిగిన దేశీయ విమానయాన ప్రయాణికులు..

విమాన ప్రయాణం అనేది సామాన్యుడికి కలగా ఉంటుంది. జీవితంలో ఒక్కసారైనా విమాన ప్రయాణం చేయాలని కోరుకుంటూ ఉంటారు. అయితే అధిక ధరల దెబ్బకు ఆ ఊసే ఎత్తరు. కానీ మారిన జీవన విధానంలో విమాన ప్రయాణికులు కూడా పెరుగుతున్నారు. ముఖ్యంగా దేశీయ విమాన ప్రయాణికులు భారీగా పెరుగుతున్నారు. ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన పెరుగుదల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. భారతదేశ దేశీయ విమాన ప్రయాణీకుల రద్దీ గతేడాదితో అక్టోబర్‌తో పోలిస్తే 5.3 శాతం పెరిగింది. 1.36 కోట్లకు చేరుకుందని ఏవియేషన్ రెగ్యులేటర్ డీజీసీఏ నెలవారీ డేటాలో పేర్కొంది. ఈ నెలలో ఇండిగో 86.40 లక్షల మంది ప్రయాణీకులను తీసుకువెళ్లింది. అంటే దాదాపు 63.3 శాతం మార్కెట్ వాటాను సాధించింది. ఎయిర్ ఇండియా, విస్తారా కంపెనీలు వరుసగా 26.48 లక్షలు, 12.43 లక్షల మంది ప్రయాణికులను తీసుకెళ్లాయి. ఎయిర్ ఇండియా తన అనుబంధ సంస్థ ఏఐఎక్స్ కనెక్టు తన తక్కువ ధర అంతర్జాతీయ బడ్జెట్ విభాగం ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్తో ఈ సంవత్సరం అక్టోబర్ 1న విలీనం చేసింది. ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ అని పేరు పెట్టిన విలీన సంస్థ ఇప్పుడు ఎయిర్ ఇండియాకు సంబంధించిన తక్కువధర విభాగంగా పనిచేస్తుంది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ డేటా ప్రకారం అక్టోబర్ 2024లో ఎయిర్ ఇండియా (ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్తో సహా) మార్కెట్ వాటా 19.4 శాతంగా ఉండగా, విస్తారా 9.1 శాతంగా ఉంది. విస్తారా, అంతకుముందు టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ మధ్య 51:49 శాతం జాయింట్ వెంచర్ కూడా నవంబర్ 12న ఫుల్ సర్వీస్ క్యారియర్ ఎయిర్ ఇండియాలో విలీనం చేశారు. డేటా ప్రకారం రెండు టాటా గ్రూప్ ఎయిర్‌లైన్స్ (ఎయిర్ ఇండియా మరియు విస్తారా) కలిసి గత నెలలో మొత్తం దేశీయ ప్రయాణీకుల రద్దీలో 28.5 శాతంగా ఉన్నాయి. స్పైస్‌జెట్ ద్వారా 3.35 లక్షల మంది ప్రయాణికులు ట్రావెల్ చేయగా, ఆకాశ్ ఎయిర్ గత నెలలో 6.16 లక్షల మంది ప్రయాణీకులను రవాణా చేసింది. అక్టోబర్ 2024లో మొత్తం దేశీయ ప్రయాణీకుల రద్దీలో 2.4 శాతం, 5.4 శాతంగా ఉంది డీజీసీఏ డేటాలో పేర్కొంది. ఢల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్ నుంచి గత నెలలో 71.9 శాతం వద్ద అత్యధిక ఆన్ టైమ్ పనితీరును అందించింది.

# తగ్గిన బంగారం ధర.. తులం ఎంతంటే..?



బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. గత మూడు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి. గోల్డ్ లవర్స్‌కి ఇది నిజంగానే గోల్డెన్ న్యూస్ అండీ..! మరి లేట్ ఎందుకు హైదరాబాద్‌లో తులం బంగారం ఎంతుందంటే.. బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్‌టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. వరుసగా మూడు రోజుల నుంచి బంగారం ధరలు భారీగా తగ్గుముఖం పడుతున్నాయి. 24 క్యారెట్ల బంగారంపై సుమారు రూ. 2410 మేరకు తగ్గింది. నిన్నటితో పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర కూడా స్వల్పంగా తగ్గింది. అటు వెండి ధరలు కూడా గత మూడు రోజుల్లో రూ. 2600 మేరకు తగ్గాయి. హైదరాబాద్‌లో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 77వేల 230 రూపాయలు పలుకుతోంది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ రేట్ 70వేల 790గా ఉంది. ఇక, వెండి ధర కూడా తగ్గి.. ప్రస్తుతం కిలో వెండి 97వేల 900 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఢల్లీలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,380గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,940గా ఉంది. అటు ముంబై, కోల్‌కతా, బెంగళూరు, చెన్నైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 77,230గా ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 70,790గా కొనసాగుతోంది.

# అదానీకి రేటింగ్ ఏజెన్సీల భారీ దెబ్బ




న్యూఢిల్లీ : గౌతం అదానీకి గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీలు ఒకదాని వెనుక ఒక్కటి భారీ షాక్ ఇస్తున్నాయి. అదానీ లంచాలపై అమెరికన్ కోర్టులో అభియోగాలు నమోదు కావడం, భారత్‌లో తీవ్ర దుమారం రేగడంతో అంతర్జాతీయ రేటింగ్ సంస్థలు అదానీ గ్రూపు కంపెనీల నిర్వహణ, పనితీరు, ఆర్థిక అంశాలను సమీక్షిస్తున్నాయి. ఇప్పటికే ఎస్అండ్‌పి అదానీ కంపెనీల పరపతికి కోత పెట్టగా.. తాజాగా మంగళవారం మూడీస్, ఫిచ్ ఏజెన్సీలు ఇప్పట్లో అదానీ కోలుకోని నిర్ణయం తీసుకున్నాయి. అదానీ గ్రూపులోని ఏడు కంపెనీల పరపతికి అడ్డంగా కోత పెడుతూ మూడీస్ నిర్ణయం తీసుకుంది. ఇందులో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ ఎనర్జీ, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పోర్ట్స్, రెండు అదానీ ట్రాన్స్‌మిషన్ సంస్థలు, అదానీ ఎలక్ట్రిసిటీ కంపెనీలు ఉన్నాయి. వీటి రేటింగ్‌ను స్థిరత్వం (స్టేబుల్) నుంచి ప్రతికూల స్థాయి (నెగిటివ్)కు తగ్గించింది. అదానీ గ్రీన్ ఎనర్జీ రేటింగ్‌ను బిఎ1కు తగ్గించింది. అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ ఎలక్ట్రిసిటీ, అదానీ పోర్ట్‌స్‌ల రేటింగ్‌ను బిఎఎ3కి కోత పెట్టింది. అదానీ గ్రూపులోని నాలుగు కంపెనీల పరపతికి అమెరికన్ క్రెడిట్ రేటింగ్ కంపెనీ ఫిచ్ కోత పెట్టింది. స్థిరత్వం నుంచి నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. మరో మూడు సంస్థల రేటింగ్‌ను సమీక్షించనుంది. అదానీ ఇంటర్నేషనల్ కంటెయినర్ టర్మినల్ ప్రయివేటు లిమిటెడ్ (ఎఐసిటిపిఎల్), అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రిస్ట్రిక్టెడ్ గ్రూప్ 1, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ రిస్ట్రిక్టెడ్ గ్రూప్ 2, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లకు ఇప్పటి వరకు బిబిబి రేటింగ్ ఉండగా.. ప్రతికూల రేటింగ్‌ను ఇస్తున్నట్లు ఫిచ్ తెలిపింది. అదే విధంగా అదానీ పోర్ట్‌స్‌కు బిబిబి మైనస్ పరపతిని కేటాయించింది. ముంబయి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్‌కు బిబిప్లస్‌ని ఇచ్చింది. మూడీస్, ఫిచ్ కంటే ముందే ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ కూడా నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. అదానీ ఎలక్ట్రిసిటీ, అదానీ పోర్ట్‌స్‌కు మూడీస్ ప్రతికూల రేటింగ్‌ను కేటాయించింది. ఈ రెండు కంపెనీల రేటింగ్‌ను బిబిబి మైనస్‌కు తగ్గించినట్లు పేర్కొంది. అదానీ గ్రీన్ ఎనర్జీకి కూడా నెగిటివ్ రేటింగ్‌ను ఇచ్చింది. ఇంతక్రితం వీటికి బిబి ప్లస్ రేటింగ్ ఉంది. అదానీ గ్రూపు కంపెనీల డైరెక్టర్ల బోర్డుల్లో సీనియర్ మేనేజ్‌మెంట్ (సిఇఒలతో సహా)లో అదానీ కుటుంబ సభ్యులు ఉండటం వల్ల వారు వ్యాపార వ్యూహం, వృద్ధి ప్రణాళికలు, ఆర్థిక విధానాలు, రిపోర్టింగ్, నిర్వహణ అంశాలను గణనీయంగా ప్రభావితం చేయగలరని ఎస్అండ్‌పి పేర్కొంది. వివిధ గ్రూప్ కంపెనీలు ట్రెజరీ, ఫైనాన్స్, టెక్నికల్ విభాగాలలో ఒకే రకమైన సమాచారాన్ని పంచుకోవడం ద్వారా సంస్థల నిర్వహణ, పాలనపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని తెలిపింది.

.....................

## దేశానికి ఒక వెలుగు రాజ్యాంగం

దేశానికి దిక్సూచి మన రాజ్యాంగం
అణగారిత నుండి సమాజానికి
నాగరికత నేర్పిన గ్రంథం
చీకటిని పారదోలి ఒక వెలుగును
నింపిన రాజ్యాంగం
దేశమనే దేహానికి గుండె లాంటి
రాజ్యాంగం!!

దేశ నడవడిక దేశ ప్రగతికి
రాజ్యాంగం
ప్రజలకు ప్రజాస్వామ్యానికి రక్షణ
కల్పించేది
ప్రజాస్వామ్యానికి ప్రజలకు పవిత్ర
గ్రంథం
హక్కులను రక్షించేది దేశ సంపద
రాజ్యాంగం!!

భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి
చాటి చెప్పిన పవిత్ర గ్రంథం
భావితరాలకు బాట రాజ్యాంగం
రాజ్యాంగంతో అందరికీ
సమన్యాయ పాలన
రాజ్యాంగంతో అందరికీ
సమన్యాయ అవకాశాలు

అందరికీ పవిత్ర గ్రంథం రాజ్యాంగం
మన రాజ్యాంగాన్ని మనం
గౌరవిద్దాం
మన రాజ్యాంగాన్ని మనమే
కాపాడుకుందాం!!



దేవులపల్లి రమేశ్
సిద్దిపేట, నంగునూర్
9963701294

## నత్తి...

గాలి లో దీపములా
రెప్పరెప్పలాడుతుంది
అగర్ బత్తి పొగలా
ఇతరులను సోకుతుంది
గాలి కీ టపటపమనీ కొట్టుకొని
ఆగే కాగితము లాంటిదే నత్తి
నిద్దుర లాగ సాధరణమైనదే

చిన్న పిల్లలు నత్తి నత్తి గా
మాట్లాడితే ఎంత బాగుంటుంది
అతికించుకుని చదివితే
సుందరమైనది
పసి పాప మాటల తడబాటు
తడి తడి పాదాల సవ్వడి లా
అవతలి వారి గుండె సందడవుతుంది
నత్తి కూడా ఒక భాష లాంటిదే
దాని భాషా వ్యాకరణాలు వేరు

సీతకోక మాటల ముందు
గొంగళి నత్తి చిరాకయినా
మాటల తుటాల కంటే
నొప్పించని నత్తి మంచిదే కదా



డా.ఐ.చిదానందం
చరవాణి - 8801444335

www.varadhinews.com
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
HEALTH
ఆరోగ్యం

# చలేస్తోందని మందేస్తున్నారా?



బయటేమో చల్ల చల్లని.. కూల్.. కూల్.. ఇక ఈ చల్లదనానికి కాస్త పెగ్గు వేస్తే బాగుంటుందని మందుబాబులు అనుకుంటూ ఉంటారు. అయితే వారికి ఓ హెచ్చరిక ఇచ్చారు వైద్య నిపుణులు. తెలంగాణలో చలిపులి పంజా విసురుతోంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. ఇదే అదనుగా ఫ్లూ వ్యాధులు ఎక్కువగా విస్తరిస్తున్నాయి. కాలనుగుణంగా వచ్చే ఫ్లూ వ్యాధులు ప్రబలడంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో రోగుల తాకిడి పెరిగింది. ఫ్లూ బారిన పడకుండా ప్రజలు అప్రమత్తం కావాలని వైద్యారోగ్య శాఖ అలెర్ట్ నోటీస్ జారీ చేసింది. తెలంగాణలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుంచి 6 డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. దీంతో శీతల గాలులు తీవ్రంగా వీస్తున్నాయి. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల్లో ఉదయం వేళ 8 గంటల వరకు పొగమంచు కురుస్తోంది. రాష్ట్రంలోనే అత్యల్పంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ అర్బన్ లో 8.3 డిగ్రీలు, మెదక్ జిల్లా కోహీర్ లో 9 డిగ్రీల వరకు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.చలి నుంచి రక్షించుకునేందుకు జనం నానా తంటాలు పడుతున్నారు. మద్యం ప్రియులు ఓ చుక్క ఎక్కువ వేస్తే చలి గిలి నై జాన్తా అంటున్నారు. కానీ ఇదే ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చాలా మంది సాయంత్రం వేళ చలి తగిలిన తర్వాత మందు తాగే అలవాటు ఉన్నావారు రెగ్యులర్ గా చలి బారినుంచి తప్పించుకోవచ్చని ఎక్కువగా తాగుతుంటారు. ఇలా తాగడం వల్ల ఇబ్బందులు తప్పవని వార్నింగ్ ఇస్తున్నారు డాక్టర్లు. శ్వాస కోశ వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. ఫ్లూ వస్తే అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చర్మం లేదా పెదవుల నీలం రంగు, కఫంలో రక్తం వస్తే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉష్ణోగ్రతలు తగ్గాయని.. వెచ్చగా ఉంటుందని మద్యం సేవిస్తే మరిన్ని ఇబ్బందులు తప్పవు. సో చలిగాలుల తీవ్రత తగ్గేవరకు బీ అలెర్ట్.

# చలికాలంలో ఉదయం స్పూన్ తేనె మంచిదేనా?

ఎందుకంటే అందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అయితే, మీకు అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉంటే, నిపుణుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే మీ ఆహారంలో తేనెను తీసుకోవాలి. పేలవమైన జీర్ణశక్తి ఉన్నవారికి, తేనె దివ్యౌషధం కంటే తక్కువ కాదు. కొద్ది రోజుల్లోనే తేడా కనిపిస్తుంది. చలికాలంలో ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో 1 స్పూన్ తేనె తింటే ఏమవుతుందో తెలిస్తే షాక్ అవుతారు.. తేనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1 టీస్పూన్ తేనె తినడం వల్ల దగ్గు నుండి ఉపశమనం పొందవచ్చు. తేనె తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అనేక వ్యాధులను నివారిస్తుంది. ఇది జలుబు , దగ్గును నివారించడంలో కూడా సహాయపడుతుంది. తేనెలో ప్రీబయోటిక్ లక్షణాలు ఉన్నాయి. ప్రతి రోజు 1 టీస్పూన్ తేనె తినడం వల్ల శీతాకాలంలో జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. తేనెలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, శీతాకాలంలో తేనె తినడం రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. మీరు ఒక చెంచా తేనెలో పసుపు, కొద్దిగా అల్లం రసం తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మీరు శీతాకాలంలో తేనెను తీసుకుంటే, మీ గుండె చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉంటుంది.

ఎందుకంటే అందులో యాంటీ ఆక్సిడెంట్లు



ఉంటాయి.

అయితే, మీకు అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉంటే, నిపుణుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే మీ ఆహారంలో తేనెను తీసుకోవాలి. పేలవమైన జీర్ణశక్తి ఉన్నవారికి, తేనె దివ్యౌషధం కంటే తక్కువ కాదు. కొద్ది రోజుల్లోనే తేడా కనిపిస్తుంది. కొద్దిగా గోరువెచ్చని నీటిలో తేనె, కాస్తా పసుపు వేసుకుని తాగితే అలర్జీ, జలుబు వంటి ఎన్నో సమస్యలు దూరమవుతాయి. తేనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి అలెర్జీ లక్షణాలను తగ్గిస్తాయి. తేనెని డైట్‌లో యాడ్ చేస్తే గ్యాస్, అసిడిటీలు దూరమవుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. వేడి నీటిలో తేనె కలిపి ఉదయాన్నే తాగితతే జీర్ణక్రియకి మేలు చేస్తుంది. తేనెని మితంగా తీసుకోవడం మంచి 1 టీ స్పూన్ సరిపోతుంది.

# రాత్రి తిన్న తర్వాత వాకింగ్ లాభమా?



నిద్రపోయే ముందు తేలికపాటి నడక శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది, ఇది మంచి నిద్రకు అవసరమైనది. సులభంగా పడుతుంది. సాయంత్రం నడవడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. నిద్రపోయే ముందు తేలికపాటి నడక శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది, ఇది మంచి నిద్రకు అవసరమైనది. సులభంగా పడుతుంది. సాయంత్రం నడవడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ప్రతిరోజూ పడుకునే ముందు నడవడం వల్ల కేలరీలు కరిగిపోతాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. సాయంత్రం నడవడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది, ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. సాధారణ సాయంత్రం వాకింగ్ గుండె కార్యకలాపాలను క్రమబద్ధీకరించడంలో సహాయపడుతుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది. కండరాలను బలోపేతం చేస్తుంది. నడక వల్ల కాళ్ల కండరాలు బలపడటంతో పాటు కీళ్లకు బలం చేకూరుతుంది. ఇకపోతే, సాయంత్రం వాకింగ్ చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన విషయాలు ఇవి. రాత్రి భోజనం చేసిన తర్వాత కనీసం అరగంట పాటు వాకింగ్ చేయటం అలవాటు చేసుకోండి. ఎక్కువ వేగంగా నడవకండి, తేలికపాటి వేగంతో నడవండి. వాకింగ్ చేసేటప్పుడు సౌకర్యవంతమైన బట్టలు, బూట్లు ధరించండి. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, వాకింగ్‌కు వెళ్లే ముందు వైద్యుడిని సంప్రదించండి. ఈవినింగ్ వాకింగ్ అనేది ఏ వయసు వారైనా చేయగలిగే సులభమైన వ్యాయామం, దీనికి ప్రత్యేక తయారీ, లేదా పరికరాలు అవసరం లేదు, ఈ రోజు నుండి పడుకునే ముందు నడవడం అలవాటు చేసుకోండి. అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది.

# దోమల కాయిల్స్ వాడుతున్నారా..?



ఓవైపు చలి చంపేస్తోంది.. మరోవైపు దోమలు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. దీంతో ఇంట్లో దోమల్ని నివారించడానికి చాలామంది మస్కిటో కాయిల్ వాడుతుంటారు. ఈ దోమలను చంపే కాయిల్స్ మన ఆరోగ్యానికి కూడా కీడు చేస్తాయన్న విషయం తెలుసా? కాయిల్ నుంచి వెలువడే పొగ వల్ల చాలా నష్టాలున్నాయి. అవేంటో చూద్దాం. మస్కిటో కాయిల్ నుంచి వెలువడే పొగ పీల్చుకోవడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బతినే అవకాశం ఉంది. ఇది అనేక శ్వాస సంబంధ సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మస్కిటో కాయిల్స్‌లోని సమ్మేళనాలు తలనొప్పిని కూడా ప్రేరేపిస్తాయి. అందుకే చాలామందికి దోమల నివారణ మందు వాసన చూస్తే తలనొప్పి వస్తుంది. మస్కిటో కాయిల్ ద్వారా చర్మంపై దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. ఎలర్జీ సమస్య ఉన్నవారు ఈ పొగకు దూరంగా ఉండటమే మంచిది. దోమలను నివారించడానికి ఉపయోగించే మస్కిటో కాయిల్స్‌లో క్యాన్సర్ కారకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు కారణమవుతాయి. దోమలను చంపడానికి ఇంట్లో ప్రతిరోజూ కాయిల్ ఉపయోగిస్తే దాని పొగ వల్ల ఆస్తమా వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఆ పొగకు దూరంగా ఉండండి. ఇంట్లో పిల్లలు ఉంటే వీలైనంత వరకు మస్కిటో కాయిల్స్ వాడటం మానేయండి. దీని పొగ వల్ల పిల్లలో శ్వాసకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) అనేది ఒక రకమైన ఊపిరితిత్తుల సమస్య. ఊపిరితిత్తుల్లో అడ్డంకులు వచ్చినపుడు ఈ సమస్య వస్తుంది. మస్కిటో కాయిల్ వాడేవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. దోమలను నివారించడానికి సహజ మార్గాలు ఎంచుకోండి. దోమ తెరలు మీరు పడుకునే బెడ్ చుట్టూ కట్టుకోండి. లేదంటే సహజంగా దోమలను తరిమేసే మార్గాలు చాలా ఉన్నాయి. వాటిని ఫాలో అవ్వండి.

# కరివేపాకుతో బోలెడు లాభాలు!



కరివేపాకుతో మీ రోజును ప్రారంభించడం చాలా మంచిదని భావిస్తారు. యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉండే కరివేపాకు శరీరానికి శక్తిని ఇస్తుందని, జీవక్రియను పెంచి జీర్ణక్రియకు తోడ్పడుతుందని.. కరివేపాకు ఆహారం రుచిని పెంచడమే కాకుండా మీ ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఇది జీర్ణవ్యవస్థను వేగవంతం చేయడంతోపాటు బరువును నియంత్రించడంలో కూడా మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మీరు దీన్ని ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే బరువు తగ్గడానికి ఇది చాలా సహాయపడుతుందని చెబుతున్నారు. కరివేపాకుతో మీ రోజును ప్రారంభించడం చాలా మంచిదని భావిస్తారు. యాంటీ ఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉండే కరివేపాకు శరీరానికి శక్తిని ఇస్తుందని, జీవక్రియను పెంచి జీర్ణక్రియకు తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. కరివేపాకులో ఉండే పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు మీ జుట్టుకు టానిక్‌గా పనిచేస్తాయి. ఇది హెయిర్ ఫోలికల్స్ ను దృఢంగా చేయడంతో పాటు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. ఇది స్కాల్ప్‌కి పోషణనిచ్చి జుట్టును మెరిసేలా చేస్తుంది. కరివేపాకు నీరు తాగడం వల్ల మీ కండరాలు, నరాలకు ఉపశమనం కలుగుతుంది. ఇది మీ శరీరానికి, మనస్సుకు శాంతిని ఇస్తుంది. ఇది ఒత్తిడితో పోరాడటానికి సహాయపడుతుంది. మీరు ఈ డిటాక్స్ డ్రిరక్‌తో మీ రోజును ప్రారంభించినట్లయితే, మీరు రోజంతా ప్రశాంతంగా, రిఫ్రెష్‌గా ఉంటారు. కరివేపాకులో ఎ, బి, సి, ఇ పుష్కలంగా ఉంటాయి. ఇది కాకుండా, ఇందులో అనేక యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్, డైటరీ ఫైబర్ కూడా ఉన్నాయి. ఇది బరువు నిర్వహణ, కొవ్వు తగ్గడంలో సహాయపడుతుంది. మీరు కరివేపాకులను ఏదైనా కూరగాయ, సూప్, గంజి లేదా ఓట్స్‌తో కలిపి తినవచ్చు. ఇది కాకుండా ఒక కప్పు నీటిలో నాలుగైదు కరివేపాకు వేసి మరిగించాలి. కొన్ని నిమిషాలు ఉడకనివ్వండి. ఆపై ఫిల్టర్ చేయండి. మీరు దీనికి తేనె, నిమ్మకాయను కూడా జోడిరచి తాగవచ్చు. ఈ పానీయం బరువు తగ్గడానికి, పొట్ట కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.

# నెల రోజులు నాన్ వెజ్ మానేసి చూడండి..!



మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపైనే ఆధారపడి ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మంచి ఆహారం తీసుకుంటే అనారోగ్య సమస్యలు తక్కువగా వస్తాయి. అలాగే ఆహారం ఏమాత్రం తేడాలు వచ్చినా వెంటనే అది ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. నాన్ వెజ్‌ను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. మాంసాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి కొంతమేర ప్రయోజనం ఉంటుందనడంలో నిజం ఉన్నట్లుగానే కొన్ని రకాల ఇబ్బందులు కూడా ఉంటాయి. ఆదివారం వచ్చిందంటే చాలు.. చాలామందికి నాన్‌వెజ్ లేనిదే ముద్ద దిగదు. కానీ నెలరోజుల పాటు మాంసాహారం తినడం మానేస్తే ఏమవుతుందో తెలుసా..? ఓ 30 రోజుల పాటు మాంసాహారం తినడం మానేస్తే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. నెలరోజుల పాటు మాంసాహారం మానేస్తే అజీర్ణం, జీర్ణకోశ సమస్యలు తగ్గుతాయని అంటున్నారు. ఒక నెల రోజుల పాటు నాన్ వెజ్‌కు దూరంగా ఉండటంతో జీర్ణ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుంది. దీంతో జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మలబద్ధకం, అజీర్తి నుంచి ఉపశమనం కలుగుతుంది. గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని చెబుతున్నారు. అధిక రక్తపోటు సమస్య తగ్గి, ఎముకల బలం పెరుగుతుంది. రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. ఆర్థరైటిస్, వాపులు, నొప్పులు తగ్గుతాయని అంటున్నారు. నాన్‌వెజ్‌లో సంతృప్త కొవ్వులు, ట్రాన్స్ ఫ్యాట్ ఎక్కువగా ఉంటుంది. ఇవి శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరగడానికి కారణం అవుతాయి. నాన్‌వెజ్‌కు దూరంగా ఉంటే రక్తంలో చెడు కొలెస్ట్రాల్ గణనీయంగా తగ్గుతుంది. అయితే, మాంసాహారాలన్నీ ఒకే స్థాయి ప్రమాదాన్ని కలిగించవు. చేపలు ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా చేర్చుకోవచ్చు. అలాగే, మొక్కల ఆధారిత ఆహారాన్ని తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. డయాబెటిస్ సమస్యతో బాధపడే వారు ఒక నెల రోజుల పాటు నాన్‌వెజ్‌కు దూరంగా ఉంటే చాలా మంచిది. ఇలా చేయడంతో రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. ఒక నెల రోజుల పాటు నాన్‌వెజ్‌కు దూరంగా ఉండటం వల్ల రక్తపోటు కంట్రోల్ అవుతుంది. హై బీపీతో ఇబ్బంది పడేవారు ఒక నెల రోజుల పాటు నాన్‌వెజ్‌కు దూరంగా ఉండి చూడండి. నెల రోజుల పాటు నాన్‌వెజ్‌కు దూరంగా ఉండి కేవలం కూరగాయలను మాత్రమే తీసుకోవడంతో శరీరానికి కావాల్సిన విటమిన్లు, మినరల్స్ అన్నీ అందుతాయి. శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తుంది.



# దాల్చిన చెక్క టీలో ఉన్న ఔషధ గుణాలు



ప్రతి ఒక్కరి వంట గదిలో ఉంటే మసాలా దినుసులలో దాల్చిన చెక్క కూడా ఒకటి. దీనిలో ఎన్నో రకాల ఔషధ గుణాలు మరియు పోషకాలు దాగి ఉన్నాయి. ఈ దాల్చిన చెక్క యొక్క రుచిని ఇష్టపడని వారంటూ ఎవరూ ఉండరు. దీని సహాయంతో ఎన్నో రకాల వంటకాల యొక్క రుచి అనేది ఎంతో పెరుగుతుంది. అయితే ఈ గరం మసాలాలో కార్బోహైడ్రేట్లు మరియు మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, యాంటీ ఆక్సిడెంట్ లు కూడా సమృద్ధిగా ఉన్నాయి. అందుకే దాల్చిన చెక్కను తీసుకోవాలి అని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఒకవేళ మీరు దీనిని ఆహారంలో తీసుకోకపోయినా దాల్చిన చెక్కను వేడి నీటిలో మరిగించి లేక దాల్చిన చెక్క పొడి వేడి నీటిలో వేసుకొని టీలా చేసుకొని తాగితే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి అని అంటున్నారు నిపుణులు. అలాగే మనం ప్రతిరోజు ఒక గ్లాస్ దాల్చిన చెక్క నీరు తాగితే మన ఆరోగ్యానికి ఎటువంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం. జీర్ణక్రియ మెరుగుపడుతుంది : ఈ దాల్చిన చెక్కలో సహజమైన జీర్ణ క్రియ లక్షణాలు దాగి ఉంటాయి. ఇది జీర్ణ వ్యవస్థను మెరుగుపరచడంలో హెల్ప్ చేస్తుంది. ఈ దాల్చిన చెక్క నీటిని ప్రతిరోజు తాగడం వలన గ్యాస్ మరియు ఉబ్బరం, మలబద్ధకం లాంటి ఎన్నో సమస్యలు దూరం అవుతాయి. జ్ఞాపకశక్తి బలపడుతుంది : ప్రతిరోజు మీరు దాల్చిన చెక్క నీటిని తీసుకుంటే అది మీ మెదడు యొక్క పనితీరుడు మెరుగుపరుస్తుంది. అలాగే మీ ఏకాగ్రతను కూడా పెంచుతుంది. ఇకపోతే మీ జ్ఞాపక శక్తిని పెంచడంలో కూడా మేలు చేస్తుంది. అంతేకాక అల్జీమర్ సమస్యను కూడా దూరం చేస్తుంది. గుండె ఆరోగ్యం : ప్రతిరోజు కచ్చితంగా దాల్చిన చెక్క నీటిని తాగే వారిలో సిరల్లో చెడు కొలెస్ట్రాల్ అనేది చాలా తక్కువ ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గించడానికి కూడా మేలు చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో గుండె ఆరోగ్యం అనేది మెరుగుపడుతుంది . ఇకపోతే గుండెపోటు లాంటి సమస్యలను తగ్గించడం లో కూడా. రోగనిరోధక శక్తి పెరుగుతుంది : ఈ దాల్చిన చెక్కలో యాంటీ మైక్రోబియల్ మరియు యాంటీ వైరల్ లక్షణాలు కూడా ఉన్నాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో మేలు చేస్తుంది. అలాగే ఇది జలుబు మరియు దగ్గు, జ్వరం, ఫ్లూ లాంటి వ్యాధులను కూడా తగ్గిస్తుంది.

.........................

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
Public Voice స్పందన

# జనబాంధవుడు జ్యోతిరావు పూలే



భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే ''మహాత్మునిగా'''' భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, ''''గురువుగా'' భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర (బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి ''మాలి'' కులానికి చెందిన పూలే కుల వివక్షకులోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, ''థామస్'' రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ు52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు .1864లో ''బాలహత్య ప్రతిబంధక్ గృహ'' గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు.1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు.1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్ట మొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే.పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడువాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ.కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింపజేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం ''గులాంగిరి'' పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల ''సార్వజనిక్ సత్యధర్మ'' పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ పూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ పూలే మిగిలి పోనున్నారు.

# ఉరుగ్వే సందేశం



లాటిన్ అమెరికాలోని ఉరుగ్వే అధ్యక్ష, పార్లమెంటు ఎన్నికల్లో అక్కడి వామపక్ష కూటమి 'విశాల వేదిక' (బ్రాడ్ ఫ్రంట్) మరోసారి విజయం సాధించింది. గతంలో 2005 నుంచి 2020 వరకు అధికారంలో ఉన్న ఈ కూటమి ఐదు సంవత్సరాల క్రితం మితవాద శక్తుల చేతిలో ఓటమి పాలైంది. ఈ సారి తిరిగి అధికారానికి వచ్చింది. అక్టోబరు 27న జరిగిన ఎన్నికల్లో నిబంధనల ప్రకారం 50 శాతం పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాకపోవటంతో తొలి రెండు స్థానాల్లో ఉన్న వారి మధ్య నవంబరు 24న తుది ఎన్నిక జరిగింది. విశాల వేదిక కూటమి అభ్యర్థి, గతంలో చరిత్ర అధ్యాపకుడిగా, మేయర్‌గా పనిచేసిన యమండు ఆర్సి (57) 52.08 శాతం ఓట్లతో గెలిచారు. తొలి రౌండులో 46.12 శాతం తెచ్చుకున్నారు. పార్లమెంటు ఉభయ సభల్లో దిగువ సభ ఛాంబర్‌లో 99 డిప్యూటీల స్థానాలకుగాను ఆర్సి నాయకత్వంలోని కూటమికి 48, ఎగువ సభ సెనెట్‌లోని 30 సీట్లకు గాను 16 వచ్చాయి. తొలి రౌండులో ప్రత్యర్థులుగా ఉన్న రెండు మితవాద పార్టీల అభ్యర్థులు ఇద్దరికీ కలిపినా 45.09 శాతమే రావటంతో తుది పోరులో వామపక్ష అభ్యర్థి విజయం ఖాయంగా కనిపించినప్పటికీ పోటీ తీవ్రంగా మారింది. మీడియా, ఇతర శక్తులు వామపక్ష వ్యతిరేకతను ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ విశాల వేదిక విజయాన్ని అడ్డుకోలేకపోయాయి. నూతన ప్రభుత్వం 2025 మార్చి ఒకటవ తేదీన కొలువు తీరనుంది. ఉరుగ్వే నిబంధనల ప్రకారం పార్లమెంటు ఎన్నికలు దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో జరుగుతాయి. పార్లమెంటు ఎన్నికల్లో విశాల వేదిక కూటమికి 43.94 శాతం ఓట్లు వచ్చాయి. రద్దయిన సభలో ఉన్న సీట్లతో పోల్చితే దిగువ సభలో 42 నుంచి 48కి, ఎగువ సభలో 13 నుంచి 16కు పెరిగాయి. అధ్యక్ష పదవికి వేసిన ఓటునే ఉపాధ్యక్ష పదవి అభ్యర్థికి కూడా వర్తింపచేస్తారు. ఆ విధంగా కరోలినా కోసె ఎన్నికయ్యారు. పార్లమెంటు దిగువ సభలో ఫ్రంట్‌కు వచ్చిన 48 సీట్లలో కమ్యూనిస్టు పార్టీకి ఐదు, సెనెట్‌లోని 16 సీట్లలో రెండు వచ్చాయి. చిన్న దేశమైనప్పటికీ ఉరుగ్వే ప్రపంచానికి పెద్ద సందేశమిచ్చిందనే చెప్పవచ్చు. ఈ ఏడాది ప్రపంచంలో జరిగిన అనేక ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీలు ఎక్కువ చోట్ల ఓడిపోయాయి. మితవాద ఫాసిస్టు శక్తులు ముందుకు వచ్చాయి. అయితే ఇక్కడ మితవాదులను ఓడిరచి జనం వామపక్షానికి పట్టం కట్టారు. గత పాతిక సంవత్సరాలలో ఏ రాజకీయ పక్షం కూడా పది లక్షల ఓట్ల మార్కును దాటలేదు. తొలిసారిగా వామపక్షం ఆ ఘనతను సాధించింది. ఈ కూటమి ఇప్పటికి ఆరు సార్లు ఎన్నికల్లో పోటీ చేసింది. నాలుగు సార్లు అధికారానికి వచ్చింది. గతంలో గెలవని ప్రాంతాలు, నియోజక వర్గాలలో ఈసారి తన పలుకుబడిని పెంచుకుంది. పందొమ్మిది ప్రాంతాలలో (మన జిల్లాల వంటివి) పన్నెండు చోట్ల ప్రథమ స్థానంలో ఉంది. అన్ని చోట్లా దిగువ సభలో ప్రాతినిధ్యం పొందింది. ఈ ఎన్నికల సందర్భంగానే రెండు రాజ్యాంగబద్ధమైన ప్రజాభిప్రాయ సేకరణకు కూడా ఓటింగ్ జరిగింది. లాటిన్ అమెరికాలో అధికారానికి వచ్చిన చోట్ల అధ్యక్ష పదవులు పొందినప్పటికీ పార్లమెంటులో మెజారిటీ లేని కారణంగా అనేక ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి. అయితే ఉరుగ్వేలో ఎగువ సభలో మెజారిటీ ఉంది. దిగువ సభలో 99కి గాను 48 ఉన్నాయి. మొత్తం లాటిన్ అమెరికా వామపక్షాలు ఎదుర్కొంటున్న సమస్యలనే ఉరుగ్వేలోని విశాల వేదిక కూడా ఎదుర్కొంటున్నది. గతంలో మూడు సార్లు అధికారానికి వచ్చినప్పటికీ అమల్లో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదులను కొనసాగిస్తూనే కార్మికులు, ఇతర తరగతులకు కొన్ని ఉపశమన, సంక్షేమ చర్యలను అమలు జరిపింది. దాంతో సహజంగానే అసంతృప్తి తలెత్తి గత ఎన్నికల్లో మితవాదులను గెలిపించారు. గత పాలకుల వైఫల్యం తిరిగి వామపక్షాలకు అవకాశమిచ్చింది. అధ్యక్షుడిగా ఎన్నికైన ఆర్సి ఒక పెద్ద జిల్లా గవర్నర్‌గా పనిచేశాడు. రెండవ దఫా ఎన్నికలలో ఓట్ల లెక్కింపు ఇంకా మిగిలి ఉండగానే 49.8 శాతం ఓట్లు పొందిన ఆర్సి విజయం ఖాయంగా తేలటంతో ప్రత్యర్థి అల్వారో డెల్‌గాడో తన ఓటమిని అంగీకరిస్తూ ప్రకటన చేశాడు. దేశంలో వామపక్ష శక్తులు విజయోత్సవాలను ప్రారంభించాయి. విశాల వేదికలో కమ్యూనిస్టు, సోషలిస్టు, క్రిస్టియన్ డెమోక్రాట్లు భాగస్వాములు కాగా ప్రతిపక్ష రిపబ్లికన్ కూటమిలో నాలుగు పార్టీలు ఉన్నాయి. అవన్నీ కూడా మితవాద భావజాలానికి చెందినవే. లాటిన్ అమెరికాలో ఉన్నంతలో ఉరుగ్వే మెరుగైన స్థితిలో ఉన్నవాటిలో ఒకటి. అయితే పెట్టుబడిదారీ విధానం అనుసరిస్తున్నందున దానికి ఉండే జబ్బులకు కార్మికవర్గం గురవుతున్నది. వామపక్షాల పదిహేనేళ్ల పాలనలో మెరుగ్గా ఉన్నప్పటికీ కరోనా సమయంలో లాక్‌డౌన్‌లు, ఇతర ఆర్థిక సమస్యలను ఆసరా చేసుకొని ప్రతిపక్షం గత ఎన్నికల్లో లబ్ధి పొందింది. జవాబుదారీతనంతో కూడిన స్వేచ్ఛను ఇస్తామని, జనాన్ని తాళం వేసి ఉంచేది లేదని ఓటర్ల ముందుకు వెళ్లింది. గత ఐదు సంవత్సరాలలో ఇరుగు పొరుగు దేశాలలో తలెత్తిన సమస్యల కారణంగా విదేశీ పెట్టుబడులు ఉరుగ్వేకు వచ్చినప్పటికీ అక్కడి ప్రమాణాల ప్రకారం చూస్తే నేరాలు, మాదక ద్రవ్యాల జాఢ్యం సవాలుగా మారింది. భద్రత లేదని జనం భావించారు. నేరగాళ్లను రాత్రిపూట అరెస్టు చేసేందుకు అనుమతించాలంటూ తాజా ఎన్నికల్లో ఓడిపోయిన పార్టీల కూటమి ప్రజాభిప్రాయ సేకరణకు ప్రతిపాదించిందంటే పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు. లాటిన్ అమెరికాలో సురక్షితమైనదిగా ఒకప్పుడు పరిగణించిన ఉరుగ్వేలో ఇప్పుడు సంఘటిత నేరగాళ్ల ముఠాలు రెచ్చిపోతున్నాయి. అందుకే ఎన్నికలకు ముందు జరిగిన సర్వేలలో 47 శాతం మంది అభద్రత ప్రధాన సమస్యగా ఉందని చెప్పగా 18 శాతం ఉపాధి, 12 శాతం ద్రవ్యోల్బణం గురించి చెప్పారు. జీవన వ్యయం, ఆర్థిక అసమానతల పెరుగుదల వంటి సమస్యలను ఉరుగ్వే ఎదుర్కొంటున్నది. మితవాద ప్రభుత్వం 2030 నుంచి ఉద్యోగ విరమణ వయస్సును 65 సంవత్సరాలకు పెంచుతామని చెప్పగా విశాల వేదిక 60 ఏళ్లుగా ప్రతిపాదించింది. పిల్లల్లో దారిద్ర్యరేటు 25 శాతం ఉంది. ఆర్థిక అసమానతలు బాగా పెరిగాయి. తమకు అధికారమిస్తే వామపక్ష నూతన మార్గంలో జనానికి సంక్షేమ విధానాలను, వ్యవసాయానికి పన్ను రాయితీలు ఇస్తామని ఆర్సి వాగ్దానం చేశాడు. గత వామపక్ష ప్రభుత్వాల పాలనలో అబార్షన్లను చట్టబద్ధం కావించారు. స్వలింగ వివాహాలను అనుమతించారు. గత పది సంవత్సరాలుగా ఆర్థిక వ్యవస్థ పురోగతిలో పెద్ద మార్పు లేకపోగా ఈడికగా సాగుతున్నది. ధనికుల గురించి గాక తమ గురించి విశాల వేదిక శ్రద్ధ చూపుతుందనే ఆశాభావాన్ని కార్మికవర్గం వ్యక్తం చేసిందనటానికి ఈ విజయం ఒక సూచిక అని చెప్పవచ్చు. దాన్ని ఏ విధంగా నిలబెట్టుకుంటారనేది కొత్త ప్రభుత్వం ముందున్న ప్రధాన సవాలు. దేశ ఆర్థిక లోటును తగ్గించేందుకు నూతన ప్రభుత్వం ఏం చేయనుందనే ప్రశ్నలను పరిశీలకులు సంధిస్తున్నారు. బలమైన ప్రభుత్వ పాత్ర ఉండాలని వామపక్ష వేదిక చెబుతున్నది. ధనికులపై పన్ను మొత్తాన్ని పెంచకుండా ఇది ఎలా సాధ్యమన్నది ప్రశ్న. అయితే ఈ అంశం గురించి ఎన్నికల ప్రచారంలో ఆర్సి స్పష్టత ఇవ్వలేదు. ఆర్థిక వృద్ధి ద్వారా అదనపు రాబడిని సాధిస్తామని చెప్పాడు. వామపక్ష ప్రభుత్వాల పట్ల అమెరికా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న పూర్వ రంగంలో ఉరుగ్వే చైనా సంబంధాలు ఎలా ప్రభావితం అయ్యేది చూడాల్సి ఉంది. చైనాకు ఎగుమతులపై ఉరుగ్వే ఎక్కువగా ఆధారపడి ఉంది.





# ఎటూ తేల్చని కాప్ సదస్సులు

ప్రపంచం మొత్తం మీద అసాధారణ వాతావరణ పరిణామాలకు తోడు ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధం ఫలితంగా తలెత్తిన ఇంధన సంక్షోభం, బొగ్గుపులుసు వాయువుల వెల్లువను తగినంతగా ప్రపంచ దేశాలు కట్టడి చేయలేకపోతున్నాయి. భవిష్యత్తులో భూగోళాన్ని ఎలా పరిరక్షించుకోవాలన్న ప్రధాన అంశాలు చర్చించేందుకు ఏటా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వాతావరణ 'కాప్' సదస్సులు మొక్కుబడిగా సాగుతున్నాయి తప్ప అనుకున్న లక్ష్యాలను సాధించడం లేదు. వాతావరణ మార్పులను నివారించడానికి ఎలాంటి ప్రణాళికలు చేపట్టాల్సి ఉంటుందో సదస్సులోని సభ్య దేశాలు తప్పనిసరిగా చర్చించవలసి ఉంటుంది. ఆ మేరకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉన్నా అగ్రదేశాలు ఈ విషయంలో అంటీ అంటనట్టు వ్యవహరిస్తున్నాయి. ఇప్పుడు కాప్ 29 సదస్సులో కూడా అగ్రదేశాలు నిధుల కేటాయింపు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం స్పష్టమైంది. అజర్‌బైజాన్ రాజధాని బాకు వేదికగా ఐక్యరాజ్య సమితి కాప్ 29 పర్యావరణ సదస్సులో దాదాపు (నవంబర్ 11 నుంచి 24 వరకు) 14 రోజుల పాటు సాగిన చర్చలు అనుకున్న లక్ష్యాల సాధన విషయంలో అసంతృప్తినే మిగిల్చాయి. వాతావరణంలో ప్రతికూల మార్పులపై పోరాడేందుకు వర్ధమాన దేశాలకు ధనిక దేశాలు అందజేయాల్సిన ఆర్థిక సాయం 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. పదేళ్లపాటు ప్రతి సంవత్సరం 300 బిలియన్ డాలర్లు అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంపన్న దేశాలు నిధులు సమకూర్చాలని కాప్29 సదస్సు చేసిన తీర్మానంపై భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఏటా 300 బిలియన్ డాలర్లు చాలవని, కనీసం 1.3 ట్రిలియన్ డాలర్లయినా ఇవ్వాలని వాదించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఏటా ఎదుర్కొంటున్న వాతావరణ బీభత్సం, ఇతర సమస్యల సవాళ్లతో పోలిస్తే 2035 వరకు ఏటా కేటాయించే ఈ 300 బిలియన్ డాలర్ల మొత్తం చాలా అల్పమైనదని భారత్ విమర్శించింది. అయితే అగ్రరాజ్యం అమెరికా మాత్రం 300 బిలియన్ డాలర్ల వాతావరణ నిధి తీర్మానం ఎంతో గొప్పగా ఉందని ప్రశంసించింది. 2015లో ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో కాప్ సదస్సులో ఆమోదించిన 1.5 డిగ్రీల సెల్సియస్ స్థాయికి ప్రపంచ ఉష్ణోగ్రతలను తగ్గించే లక్ష్యం ఈనాటికీ సాంకేతికంగా చూసినప్పుడు సాధ్యమేనని, ఐతే రాబోయే పదేళ్లలో మాత్రం వాతావరణంలో కలుషిత వాయువులను గణనీయంగా తగ్గించుకోవలసిన అవసరం ఉందని ఐక్యరాజ్యసమితి సూచించింది. ఆనాడు పారిస్ ఒప్పందంపై 200 దేశాలు సంతకాలు చేశాయి. పరిస్థితులు ఇలాగే ఉంటే ఈ శతాబ్దాంతానికి వాతావరణంలో ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల సెల్సియస్‌కు పెరుగుతాయని తాజా అంచనాలు చెబుతున్నాయి. 2023లో 57.1 గిగా టన్నుల కార్బన్‌డైయాక్సైడ్ వాయువుల వరకు ప్రపంచ ఉద్గారాలు రికార్డు స్థాయిలో చేరుకున్నాయి. ఇవి 2022 నాటికన్నా 1.3 శాతం ఎక్కువ. వీటిలో 77% జి20 దేశాల నుంచే వెలువడుతున్నాయి. ఈ ఉద్గారాలను తక్షణం నిరోధించలేకుంటే 1.5 డిగ్రీల సెంటిగ్రేడ్ సెల్సియస్ వరకు భూతాపాన్ని అదుపు చేయాలన్న పారిస్ సదస్సు ఒప్పంద లక్ష్యం కొన్నేళ్లలోనే కనుమరుగైపోయే ప్రమాదం ఉంటుంది. వాతావరణ మార్పుల కట్టడికి కట్టుబడి ఉండటం ఎంతో వ్యయంతో కూడుకున్న లక్ష్యం. అందుకు వర్ధమాన దేశాలకు ఏటా 100 బిలియన్ డాలర్ల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తామని అభివృద్ధి చెందిన దేశాలు 2009 కొపెన్‌హెగెన్ వాతావరణ సదస్సులో ప్రతిజ్ఞ చేసినా, అది ఇంతవరకు సరిగ్గా అమలు కాలేదు. అలాగే కాప్ 26 సదస్సులో శిలాజ ఇంధనాల వినియోగాన్ని విడిచిపెట్టాలన్న ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వెలువడ్డాయి. ఈ నిర్ణయాన్ని కొంతవరకు పట్టించుకోకుండా పక్కన పెడితే బాగుంటుందని సౌదీఅరేబియా, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు ఐక్యరాజ్యసమితిని పరోక్షంగా అభ్యర్థించాయి. ఈ సమస్యను నీరు గార్చాలని కోరుతూ ప్రభుత్వాల నుంచి, కంపెనీల నుంచి, మరికొన్ని సంస్థల నుంచి దాదాపు 3200 అభ్యర్థనలు వచ్చాయి. మొత్తం మీద శిలాజ ఇంధనాల వినియోగాన్ని అంత తొందరగా తగ్గించవలసిన అవసరం లేదన్న అభిప్రాయంలో అమెరికా తదితర అగ్రదేశాలు ఉన్నాయి. బొగ్గు వినియోగాన్ని బాగా తగ్గించాలన్నదే కాప్ సదస్సుల ప్రధాన అజెండా అయినప్పటికీ ఆ మేరకు బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ కేంద్రాలను మూసివేయడానికి ఆస్ట్రేలియా తదితర దేశాలు ముందుకు రావడం లేదు. బొగ్గు నుంచి వెలువడే వాయువులను శూన్యస్థాయికి తీసుకురావాలన్న ప్రతిపాదనకు అగ్రదేశాలు మొగ్గు చూపడం లేదు. 2030 నాటికి అడవుల నిర్మూలనను పూర్తిగా అరికడతామని ఆస్ట్రేలియాతోపాటు మరో 123 దేశాలు కాప్ 26 సదస్సులో ప్రమాణ పత్రం పై సంతకాలు చేశాయి. అంతకన్నా ముందు కూడా ఇలాంటి ఒప్పందాలు అనేకం జరిగాయి. ఇవి అమలులోకి రానప్పుడు ఫలితం ఏముంటుంది? హిమాలయాలు వంటి సున్నిత ప్రాంతాల్లో అడవులను నరికివేయడం, నిర్మాణాలు చేపట్టడం ఫలితంగా తీవ్ర వైపరీత్యాలు సంభవిస్తుండటం మనకు నిత్యం అనుభవమవుతున్నాయి. ఆసియా మొత్తం మీద అటవీ భూములు తగ్గిపోగా, అభివృద్ధి నిర్మాణాల పేరుతో అటవీ భూముల పరిరక్షణ చట్టాలనే మార్చి వేస్తున్నారు. ఇవన్నీ పరిశీలిస్తే ఇంతవరకు జరిగిన వాతావరణ సదస్సులు ప్రమాణ పత్రాలకే పరిమితమైన మొక్కుబడి సదస్సులుగా మిగిలిపోయాయి.

# కృతజ్ఞతలు తెలపడం మహాగుణం

సమయానుకూలంగా ప్రతిస్పందించడం, సదా కృతజ్ఞతగా ఉండడం, సహాయం చేసిన చేతులకు ప్రణమిల్లడం, శరదృతువులో పంటలను అందించిన ప్రకృతి మాతకు కృతజ్ఞతలు తెలపడం, ఆహార ధాన్యాలను ఇచ్చిన భూమాతకు పూజలు చేయడం, సుర్య చంద్రులకు ధన్యవాదాలు తెలపడం, పేదలకు సహాయం చేయడం, అభాగ్యులకు దానధర్మాలు చేయడం, చేయూతనిచ్చిన వారికి తిరిగి చేయూత ఇవ్వడం లాంటి సుగుణాలు వ్యక్తిత్వానికి ఆభరణాలుగా పని చేస్తాయి. మన జీవితాల్లో ఎన్నో ఒడుదుడుకులు, అవాంతరాలు, వైఫల్యాలు ఎదురవుతూ ఉంటాయి. పలు సందర్భాల్లో మనల్ని విజేతలుగా నిలపడానికి, బెదిరినపుడు ధైర్యం ఇవ్వడానికి, నిస్వార్థంగా సేవలు అందించిన వారికి, తడబడినపుడు ఊతకర్రగా నిలిచిన వారికి ఆయా సందర్భాల్లో ప్రేమ, భక్తిపూర్వక కృతజ్ఞతలు తెలపడం మనందరి కనీస కర్తవ్యంగా, ఓ మంచి అలవాటు కావాలి. సహాయం తీసుకొని ధన్యవాదాలు తెలపని వారు సంస్కారం లేని వారని ముద్ర వేసి దూరం పెడుతుంది నేటి పౌర సమాజం. మన దైనందిన జీవితాల్లో కృతజ్ఞతలు తెలపడం అనే మంచి లక్షణాన్ని గుర్తు చేయడానికి, ప్రజల్లో ఆ భావం పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట నవంబర్ మాసంలో 4వ గురువారం అనగా 28 నవంబర్ 2024న యూఎస్‌తో పాటు పలు దేశాలు ''థాంక్స్ గివింగ్ డే లేదా కృతజ్ఞతలు తెలిపే దినం'' పాటించడం 1941 నుంచి ఆనవాయితీగా మారింది. ఈ వేడుకలను ముఖ్యంగా క్రిస్టియన్ మతస్థులు జరుపుకోవడం ఆచారంగా వస్తున్నది. నాటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూస్‌వెల్ట్ ప్రతిపాదించిన ఈ దినం రోజున సెలవు దినంగా కూడా ప్రకటించుకొని, పలు చోట్ల ధన్యవాదాలు తెలిపే దినాన్ని ఒక సంతోషకరమైన ఉత్సవంగా నిర్వహిస్తారు. పంటలను చేతికి అందించే భూమాతకు కూడా కృతజ్ఞతగా ఈ వేడుకలు జరుపుకుంటారు. ఈ రోజును పంటకోతల పండుగగా కూడా నిర్వహించే సాంప్రదాయం కొన్ని దేశాల్లో కొనసాగుతున్నది. పంట కోతలు ఇంటికి చేరిన తర్వాత కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి వేడుకగా విందులు నిర్వహించుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అనాదిగా వస్తున్నది. కొన్ని దేశాల్లో ఫుట్ బాల్ లాంటి క్రీడలను కూడా నిర్వహిస్తారు. మన నిత్యజీవితంలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వైద్యులు, ఆహారాన్ని పండిస్తున్న రైతులు, పారిశుధ్య సిబ్బంది, నిస్వార్థ ఉద్యోగులు, స్వచ్ఛంద కార్యకర్తలు, కష్టాల్లో మనల్ని ఆదుకున్న చేతులు మొదలగు అనేక మందికి మనం అనునిత్యం ధన్యవాదాలు తెలపడం మరిచి పోవద్దు. సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలపడంతో పాటు మనం సహాయం చేసినపుడు కృతజ్ఞతల కోసం ఎదురు చూడవద్దు. కృతజ్ఞతలు పొందడం కోసం కాదు కదా మనం సహాయం చేసిందని మరిచి పోరాదు. ఏరు దాటగానే తెప్ప తగిలేసే మూర్ఖులకు కృతజ్ఞతకు ఉన్న విలువ తెలియదు. ''ఆల్ వేస్ బి థంక్‌ఫుల్ టు హెల్పింగ్ హాండ్''. థాంక్స్ అనే రెండు అక్షరాల పదం మహాశక్తివంతం అని, ఆ గుణం అద్భుత పేరును ఆర్జించి పెడుతుందని గుర్తుంచుకోవాలి.



విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com


# హైబ్రిడ్ పద్ధతిలో ఛాంపియన్స్ ట్రోఫీ!




పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది ఐసి సి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్న విష యం తెలిసిందే. అయితే పాక్ గడ్డపై తాము ఆ డే ప్రసక్తే లేదని భారత క్రికెట్ బోర్డు (బిసిసిఐ) ఇప్పటికే ఐసిసికి స్పష్టం చేసింది. ఇక పాకిస్థాన్ కూడా అన్ని మ్యాచ్‌లు కూడా పాక్‌లోనే జరగాలని పట్టుబడుతోంది. ఇలాంటి స్థితిలో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై అనుమానాలు నెలకొన్నాయి. తమ గడ్డపై భారత్ ఆడాల్సిందేనని పి సిసి కోరుతోంది. దీని కోసం బిసిసిఐని ఒప్పించాలని ఐసిసిని కోరింది. భారత్ మాత్రం పాక్ లో ఆడేందుకు ఏమాత్రం ఆసక్తి చూపించడం లేదు. తమకు సంబంధించిన మ్యాచ్‌లను పాకిస్థా న్ బయట నిర్వహించాలని బిసిసిఐ డిమాండ్ చేస్తోంది. దీనికి పిసిబి ఏమాత్రం ఒప్పుకోవడం లేదు. టోర్నీ నిర్వహణ బాధ్యతలునైనా వదులుకుంటామని హైబ్రిడ్ విధానానికి ఒప్పుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో టోర్నీని సాఫీగా నిర్వహించేందుకు ఐసిసి రంగంలోకి దిగింది. దీని కోసం పిసిబి ఒప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. హైబ్రిడ్ విధానంలో ఛాంపియన్స్ ట్రోఫీని నిర్వహిస్తే భారీ నగదు పురస్కారాన్ని అందిస్తామని ఐసిసి హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఒకవేళ పిసిబి ఈ ఆఫర్‌కు ఒప్పుకుంటే ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహిణపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడుతుంది.

# గుకేశ్‌ డిరగ్ రెండో గేమ్ డ్రా





భారత స్టార్ గ్రాండ్ మాస్టర్ డి. గుకేశ్, డిఫెండిరగ్ ఛాంపియన్, చైనాకు చెందిన డిరగ్ లిరెన్‌ల మధ్య జరిగిన రెండో గేమ్ డ్రా అయ్యింది. ఫిడే ప్రపంచ ఛెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌కోసం వీరిద్దరి మధ్య టైటిల్ పోరు జరుగుతోంది. సోమవారం జరిగిన తొలిరౌండ్‌లో డి. గుకేశ్ తెల్లపావులతో బరిలోకి దిగి ఓటమి పాలయ్యాడు. మంగళవారం జరిగిన రెండోరౌండ్‌లో నల్లపావులతో ఆడిన గుకేశ్ ప్రపంచ ఛాంపియన్ డిరగ్ లిరెన్‌ను సమర్ధవంతంగా నిలువరించాడు. డిరగ్ ఇ4తో ప్రారంభించగా.. గుకేశ్ ఇ5తో సమాధానమిచ్చాడు. వీరిద్దరూ సుమారు 23ఎత్తుల తర్వాత డ్రాకు అంగీకరించారు. దీంతో ఇరువురికి అరపాయింట్ చొప్పున లభించింది. రెండోరౌండ్ ముగిసేసరికి డిరగ్ 1.5పాయింట్లు, డి. గుకేశ్ 0.5పాయింట్‌తో ఉన్నాడు. బుధవారం జరిగే మూడోరౌండ్‌లో గుకేశ్ తెల్లపావులతో బరిలోకి దిగాల్సి ఉంది.



# ఆత్మవిశ్వాసం పెంచే విజయమిది

వరుస ఓటములతో డీలా పడ్డ టీమిండియాలో పటిష్టమైన ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో విజయం కొత్త జోష్ నింపిందని చె ప్పాలి. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ 03 తేడాతో ఘోర పరాజయం చవిచూసిన సంగతి తెలిసిందే. ఇ లాంటి స్థితిలో బలమైన ఆస్ట్రేలియాతో జరిగే ఐదు మ్యాచ్‌ల బోర్డర్‌గవాస్కర్ టెస్టు సిరీస్ ట్రోఫీ టీమిండియాకు సవాల్‌గా మారింది. ఆ త్మవిశ్వాసం పూర్తిగా కోల్పోయిన భారత్‌కు ఆసీస్ సిరీస్‌లో మరిన్ని చేదు అనుభవాలు తప్పక పోవచ్చని విశ్లేషకులు సయితం అభిప్రాయపడ్డారు. దీనికి తోడు పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టు ఆరంభానికి ముందే టీమిండియాకు కోలుకోలేని షాక్ తగిలింది. అద్భుత ఫామ్ లో ఉన్న స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ గాయం వల్ల మొదటి టెస్టుకు అందుబాటులో లేకుండా పోయాడు. దీంతో పాటు వ్యక్తిగత కారణా ల వల్ల రెగ్యూలర్ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తొలి టెస్టుకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో భారత్‌కు కష్టాలు ఖాయమని మా జీ క్రికెటర్లు, విశ్లేషకులు జోస్యం చెప్పారు. కానీ కెప్టెన్ జస్‌ప్రిత్ బు మ్రా జట్టును నడిపించిన తీరును ఎంత ప్రశంసించినా తక్కువే. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 150 పరుగులకే కుప్పకూలినా బుమ్రా ధైర్యం కోల్పోలేదు. సహచరుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపి జట్టును ముందుండి నడిపించాడు. నిప్పులు చెరిగే బంతులతో ఆస్ట్రేలియా బ్యాటింగ్ లైనప్ పతనాన్ని శాసించాడు. బుమ్రా అంచనాలకు మించి రాణించడంతో బలమైన ఆస్ట్రేలియా టీమ్ తొలి ఇన్నింగ్స్‌లో 104 పరుగులకే కుప్పకూలింది. కీలకమైన మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించిన టీమిండియా ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. బౌలర్లు అందించిన స్ఫూర్తితో రెండో ఇన్నింగ్స్‌ను భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్‌లు ఆత్మవిశ్వాసంతో ప్రారంభించా రు. ఇద్దరు ఆస్ట్రేలియా బౌలర్లలను దీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగారు. ప్రతికూల వాతావరణంలోనూ అద్భుత బ్యాటింగ్‌తో అలరించారు. తొలి ఇన్నింగ్స్‌లో ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరిన యువ ఓపెనర్ యశస్వి ఈసారి అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. అంచనాలకు మించి రాణించి జట్టును సురక్షిత స్థితికి చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. రాహుల్ కూడా సమన్వయంతో ఆడుతూ జట్టును ఆదుకున్నాడు. ఇద్దరు కుదురుగా ఆడడంతో భారత్ మ్యాచ్‌ను శాసించే స్థితికి చేరుకుంది. రానున్న టెస్టుల్లో మరింత ఆత్మవిశ్వాసంతో ఆడేందుకు యశస్వి, రాహుల్‌లకు ఈ ఇన్నింగ్స్ దోహదం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక పేలవమైన ఫామ్‌తో సతమతమవుతున్న సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లి కూడా ఈ మ్యాచ్‌లో తన మార్క్ బ్యాటింగ్‌తో అలరించాడు. జట్టు తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెడుతూ కీలక సమయంలో అద్భుత శతకాన్ని శాసించాడు. ఈ అజేయ సెంచరీ కోహ్లి ఆత్మవిశ్వాసాన్ని పెంచిందనే చెప్పాలి. మిగిలిన మ్యాచుల్లో మరింత ఉత్సాహంతో ఆడేందుకు ఇది దోహదం చేయడం ఖాయం.



# 29న ఐసిసి సమావేశం

అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) సమావేశం 29న జరగనుంది. ఈ సమావేశంలో ఛాంపియన్స్ ట్రోఫీ, డబ్ల్యుటిసి టైటిళ్లపై ప్రధానంగా చర్చ జరగనున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు భారతజట్టు అంగీకరించడం లేదు. హైబ్రీడ్ మోడల్‌కు బిసిసిఐ ప్రతిపాదిస్తుండగా.. అందుకు పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు ససేమిరా అంటోంది. ఐసిసి టోర్నమెంట్‌లలో ఆడేందుకు 2016, 2023లలో పాకిస్తాన్ జట్టు రెండుసార్లు భారత పర్యటనకు రాగా.. 2006నుంచి భారతజట్టు పాకిస్తాన్‌లో ఐసిసి టోర్నమెంట్‌లలో పాల్గొనేందుకు వెళ్లడం లేదు. ఇదే విషయాన్ని పాక్ బోర్డు ఐసిసి సమావేశంలో ప్రధాన ఎజెండాగా తీసుకురావాలని చూస్తోంది. అలాగే వచ్చే ఏడాది జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్‌తోపాటు 2025 ఐసిసి టోర్నమెంట్‌లపై ప్రధాన చర్చ జరగనున్నట్లు తెలిసింది. ఐసిసి టోర్నమెంట్‌ల షెడ్యూల్‌ను 100ముందు ప్రకటించాల్సి ఉండగా.. దీంతో అత్యవసరంగా ఐసిసి సమావేశమైంది. ఈ వారంలో ఐసిసి ఛైర్మన్‌గా జే షా బాధ్యతలు స్వీకరించనున్న దృష్ట్యా మిగిలిన అన్ని దేశాల క్రికెట్ బోర్డులతో ప్రస్తుత సభ్యులతో సమావేశంలో వేయాలని ఐసిసి భావించినట్లు తెలిసింది.




# మెగా వేలంలో స్టార్ క్రికెటర్లకు షాక్..

జెడ్డా: సౌదీ అరేబియాలోని జెడ్డా నగరం వేదికగా ఆది, సోమవారాల్లో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మెగా వేలం పాటలో పలువురు స్టార్ క్రికెటర్లకు షాక్ తగిలింది. ఒకప్పుడూ ఐపిఎల్‌లో కోట్లాది రూపాయలకు అమ్ముడు పోయి పెను ప్రకంపనలు సృష్టించిన ఆటగాళ్లు ఈసారి ఆయా ఫ్రాంచైజీలు మొండి చెయ్యి ఇచ్చాయి. ఐపిఎల్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన క్రికెటర్లలో ఒకరిగా పేరున్న డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా), కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్), జానీ బెయిర్‌స్టో (ఇంగ్లండ్), మహ్మద్ నబి (అఫ్గాన్), షకిబ్ (బంగ్లాదేశ్), ముస్తఫిజుర్ (బంగ్లాదేశ్), టిమ్ సౌథి, ఫిన్ అలెన్ (కివీస్), స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా) తదితరులను కొనేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపించలేదు. రెండు రోజుల పాటు సాగిన వేలం ఏ ఒక్క ఫ్రాంచైజీ కూడా వీరిను పట్టించుకోలేదు. వీరితో భారత స్టార్ క్రికెటర్లు ఉమేశ్ యాదవ్, శార్దూల్ ఠాకూర్, పృథ్వీషా, సర్ఫరాజ్ ఖాన్, మయాంక్ అగర్వాల్, శివమ్ మావి, నవ్‌దీప్ సైని తదితరులను ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. వీరిని వారి కనీస ధరకు కూడా కొనేందుకు జట్టు యాజమాన్యాలు ఇష్టపడక పోవడం గమనార్హం.

# ఆయూబ్ సెంచరీ



జింబాబ్వేతో జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్ జట్టు ఘన విజయం సాధించింది. జింబాబ్వే నిర్దేశించిన 146పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ ఓపెనర్ సైబ్ ఆయూబ్(113), షఫీక్(32) వికెట్ చేజార్చుకోకుండా మ్యాచ్‌ను ముగించారు. అంతకుముందు పాకిస్తాన్ పేసర్లు అబ్రార్ అహ్మద్(4/33), అఘా సల్మాన్(3/26) రాణించడంతో జింబాబ్వే జట్టు 32.3ఓవర్లలో 145పరుగులకే ఆలౌటైంది. జింబాబ్వే జట్టులో మయర్స్(33), విలియమ్స్(31), సికిందర్ రాజా(17), బెన్నెట్(14) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఆ లక్ష్యాన్ని పాకిస్తాన్ జట్టు 18.2ఓవర్లలో వికెట్ కోల్పోకుండా ఛేదించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఆయుబ్‌కు లభించగా.. మూడు వన్డేల సిరీస్‌లో ఇరుజట్లు 11తో సమంగా నిలిచాయి. మూడో, చివరి వన్డే గురువారం జరగనుంది.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

Movie Time మూవీ టైమ్

## డిసెంబర్ 3న 'సంక్రాంతికి వస్తున్నాం' నుంచి గోదారి గట్టు రిలీజ్



విక్టరీ వెంకటేష్ ఎక్స్-కాప్ గా నటిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ హోల్సమ్ ఎంటర్ టైనర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. రోజు, మేకర్స్ ఈ మూవీ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టుకు సంబంధించిన అప్‌డేట్‌తో వచ్చారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. రమణ గోగుల పాడిన ఈ పాట ఆయన కమ్ బ్యాక్ ని సూచిస్తుంది. ఈ బ్రీజీ రొమాంటిక్ మెలోడీకి భాస్కరభట్ల లిరిక్స్ రాశారు. గ్ పోస్టర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ మధ్య ఒక బ్యూటీఫుల్ మూమెంట్, వెన్నెల రాత్రి నేపథ్యంలో సెట్ చేయబడింది. పౌర్ణమి ఆకాశంలో అందంగా వుంది, అద్భుతమైన సెట్టింగ్స్ మధ్య రొమాంటిక్ మూమెంట్స్ ని ఆస్వాదిస్తున్న జంట ఆకట్టుకుంది. రో వెంకటేష్, మరో హీరోయిన్ మీనాక్షి చౌదరితో కలసి ప్రస్తుతం డెహ్రాడూన్, ముస్సోరీ, రిషికేశ్‌లోని అద్భుతమైన ప్రదేశాలలో ఒక పాటను చిత్రీకరిస్తున్నారు.



## 'టర్నింగ్ పాయింట్' టీజర్ రిలీజ్!

వైవిధ్యమైన కథలతో ఆకట్టుకునే కథానాయకుడు త్రిగుణ్ (అదిత్ అరుణ్) హీరోగా, హెబ్బాపటేల్, ఇషాచావ్లా, వర్షిణి హీరోయిన్స్‌గా స్వాతి సినిమాస్ పతాకంపై సురేష్ దత్తి నిర్మిస్తున్న చిత్రం 'టర్నింగ్ పాయింట్'. ఈ చిత్రానికి కుహన్ నాయుడు దర్శకుడు. బుధవారం ఈ చిత్రం టీజర్‌ను వెర్సైటైల్ కథానాయకుడు అల్లరి నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ 'టర్నింగ్ పాయింట్ టీజర్ అందర్నీ ఇంప్రెస్ చేసే విధంగా ఉంది. ఈ చిత్రం కథానాయకుడు త్రిగుణ్ మంచి కమర్షియల్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ చిత్రంతో అతని కెరీర్‌కు కమర్షియల్ సక్సెస్‌తో టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందనుకుంటున్నాను. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ విజయం సాధించి, చిత్ర టీమ్ అందరికి మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ '' క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న మా చిత్రం టీజర్‌ను నరేష్ ఆవిష్కరించడం సంతోషంగా వుంది. క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో త్రిగుణ్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తున్నాడు. చిత్రంలోని ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుంది. సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ కూడా అలరించే విధంగా వుంటాయి. మర్డర్ మిస్టరీకి సంబంధించిన సస్పెన్స్ ఎలిమెంట్స్ ఆడియన్స్ ఎంగేజ్ చేస్తాయి. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ '' ఓ కొత్త పాయింట్‌తో కుహన్ నాయుడు చెప్పిన కథ నచ్చడంతో ఈ సినిమాను నిర్మించాం. నేటి ప్రేక్షకులు కోరుకునే కొత్తదనంతో పాటు సస్పెన్స్ అంశాలు ఉంటాయి. ప్రతి సన్నివేశం ఎంతో ఉత్కంఠభరితంగా ఉంటుంది.

## పసుపు చీరలో నేషనల్ క్రష్...

సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా రష్మిక మందన్నా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సాధించింది. తాజాగా కోచి ప్రయాణంలో పసుపు రంగు చీరలో మెరిసిపోతున్న ఫోటోలను షేర్ చేస్తూ మరోసారి గ్లామర్ ట్రీట్ తో హైలెట్ అయ్యింది. ఈ చీరలో ఆమె అందం, ఆత్మవిశ్వాసం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. మృదువైన కాస్ట్యూమ్స్‌తో, అందమైన జువెలరీతో ఆమె లుక్ మరింత ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఈ పసుపు చీర రష్మిక అందాన్ని హైలైట్ చేస్తూ, ఆమెపై అభిమానుల నుంచి ప్రశంసల వర్షం కురిపిస్తోంది. రష్మిక మందన్నా కెరీర్‌ను కన్నడ సినిమా కిరాక్ పార్టీతో ప్రారంభించింది. అక్కడి నుంచి తెలుగు ఇండస్ట్రీలో అడుగుపెట్టి, ఛలో, గీతా గోవిందం, సరిలేరు నీకెవ్వరు, పుష్ప వంటి బ్లాక్‌బస్టర్ సినిమాలతో తన స్థానాన్ని బలపరిచింది. పుష్పలో 'శ్రీవల్లి' పాత్ర ఆమెకు నేషనల్ క్రష్ అని ట్యాగ్ తెచ్చిపెట్టింది. బాలీవుడ్‌లో కూడా గుడ్ బై మరియు మిషన్ మజ్ను వంటి చిత్రాలతో ఆమె గుర్తింపు పొందింది. ప్రస్తుతం రష్మిక తెలుగులో కుబేర మరియు హిందీలో చావా సినిమాలతో బిజీగా ఉంది. రష్మిక అందం మాత్రమే కాదు, ఆమె ప్రతిభ కూడా ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేస్తోంది. చీరలో ఆమె ఫోటోలు చూస్తే మృదువైన అందంతో పాటు ఆత్మవిశ్వాసం తారాస్థాయిలో ఉంటుంది. ఈ లుక్‌తో రష్మిక "సింప్లీ ఏలిగెన్స్"కు నిర్వచనంగా నిలిచింది. ఆమె ప్రొఫెషనల్ కమిట్‌మెంట్, సోషల్ మీడియా యాక్టివిటీ ఆమెను యూత్‌కి మరింత దగ్గర చేసింది. రష్మిక తన ఫ్యాన్స్‌ను ప్రేమతో ఆప్యాయంగా అందుకోవడంలో ఎప్పుడూ ముందుంటుంది. ఈ ఫోటోలకు ఆమె రాసిన క్యాప్షన్‌లో కూడా ఫ్యాన్స్‌పై ఆమె ప్రేమ స్పష్టంగా కనిపిస్తోంది. "మీ ప్రేమ నన్ను ఆహ్లాదంగా ముంచెత్తింది. మీ అందరి మద్దతుకు ధన్యవాదాలు" అంటూ ఆమె అభిమానుల హృదయాలను గెలుచుకుంది. బిజీ షెడ్యూల్‌లో ఉన్న రష్మిక ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరోలతో పాటు టాలీవుడ్‌లోనూ ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది. యానిమల్ తో పాటు ఇతర పాన్ ఇండియా సినిమాలతో రష్మిక తన స్టార్‌డమ్‌ను మరింత పెంచుకుంటోంది. ఇక పుష్ప 2 తో ఆమె క్రేజ్ మరో లెవెల్ కు వెళ్లే అవకాశం ఉంది.

